
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జనగామ
20
శుక్రవారం 4, ఆగస్టు 2017



విద్యావ్యవస్థను గాడిలో పెట్టడమే లక్ష్యం

త్రీ ఆర్స్‌తో మరింత బలోపేతం

రాష్ట్రంలో జనగామను మొదటి స్థానంలో ఉంచడమే ధ్యేయం

జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.యాదయ్య తెలిపారు. టీచర్లపై పర్యవేక్షణ కోసం ప్రభుత్వం జిల్లాకు ఇద్దరు సెక్టోరియల్ అధికారులను నియమించిందని చెప్పారు. విద్యా వ్యవస్థలో ఉన్న అపోహలను తొలగించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సులు నిర్వర్తిస్తున్నామని యాదయ్య 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ఇంటర్వ్యూ
INTERVIEW

2



వివరాలు : 2లో..



'సోమన్న' ప్రసాదంలో బల్లి

విచారణ చేపట్టిన ఆలయ ఈవో

కాంట్రాక్టర్ తొలగింపు

వివరాలు : 8లో..



గ్యాస్ రాయితీ తుస్

సిలిండర్లపై సబ్సిడీ ఎత్తివేత నిర్ణయంపై ప్రజాగ్రహం

పేద, మధ్య తరగతి ప్రజలపై పెనుభారం

వంట గ్యాస్ సిలిండర్లపై రాయితీ ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. గ్యాస్ సబ్సిడీ ప్రతినెలా రూ.4 తగ్గిస్తూ, కాలక్రమంలో రాయితీకి పూర్తిగా స్వస్తి పలకనున్నట్లు కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 9 నెలల పాటు రూ.4 చొప్పున రాయితీలో కోతపెట్టి, అనంతరం మొత్తం సబ్సిడీని ఎత్తివేయనున్నారు. ఈ నిర్ణయం వల్ల సంపన్న వర్గాలపై పెద్దగా ప్రభావం పడకపోయినా.. నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలపై మాత్రం తీవ్ర ప్రభావం ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు.

-రఘునాథపల్లి

సెంటర్ స్ప్రెడ్‌లో..

స్వరాష్ట్ర పాలనతోనే సంప్రదాయ కళలకు జీవం

- ఒగ్గు కథలో చుక్క సత్తయ్య మేరునగధీరుడు
- ప్రపంచానికి పరిచయం చేసిన ప్రావీణ్యుడు
- ఆయనతోనే దశదిశలా వ్యాప్తించిన జనగామ కీర్తిపతాకం
- 'చుక్క' గురుపూజోత్సవ సభలో ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



చుక్క సత్తయ్యను పూలు, పండ్లతో సన్మానిస్తున్న శిష్యులు

రూ. 3 కోట్లతో పాపన్న కోటకు మరమ్మతులు

- చారిత్రక నేపథ్యాన్ని కాపాడేందుకు కృషి
- టూరిజం శాఖ చైర్మన్ పేర్వారం రాములు



మాట్లాడుకుంటున్న పేర్వారం రాములు, ఎమ్మెల్యే రాజయ్య

7

మాజీ కౌన్సిలర్ పులి స్వామి, ఆర్డీవో, తహసీల్దార్‌తో సహా ఐదుగురిపై కేసు

- చీటింగ్, ఫోర్జరీ, దుర్వినియోగం సెక్షన్లు నమోదు
- జీర్ణించుకోలేకే విలేకరిపై దాడి
- ముందే వెలుగులోకి తెచ్చిన 'ఆంధ్రజ్యోతి'
- సంచలనం సృష్టించిన కోర్టు ఆదేశాలు

విద్యావ్యవస్థను గాడిలో పెట్టడమే లక్ష్యం



ఇంటర్వ్యూ

త్రీ ఆర్సీతో మరింత బలోపేతం

రాష్ట్రంలో జనగామను మొదటి స్థానంలో ఉంచడమే ధ్యేయం

జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య

జనగామ ఎడ్యుకేషన్: ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేందుకు జిల్లాలో విద్యావ్యవస్థను త్రీఆర్ఎస్ (రీడింగ్, రైటింగ్, ఆర్థమెటిక్) ప్రోగ్రామ్‌తో గాడిలో పెట్టేందుకు 24 గంటలైనా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.యాదయ్య అంటున్నారు. 2017-18 విద్యా సంవత్సరంలో జిల్లాను పదో తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. ఎప్పటికప్పుడు మండలాల నుంచి నివేదికలు తెప్పిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారు. విద్యా వ్యవస్థలో ఉన్న అపోహలను తొలగించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సుల ద్వారా నివృత్తి చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యను ప్రవేశ పెట్టడంతో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తిరిగి పాఠశాలలకు వస్తున్నారని యాదయ్య 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వెల్లడించారు..

ప్రశ్న: జిల్లాలో బయోమెట్రిక్ విధానం అమలు ఎలా ఉంది ?

డీఈవో: బయోమెట్రిక్ యంత్రాలు ఇంకా పాఠశాలలకు చేరుకోలేదు. యంత్రాలు వచ్చాక దాని అమలు తీరు తెలుస్తుంది. జిల్లా వ్యాప్తంగా 540 పాఠశాలలు ఉన్నాయి. అందులో 146 పాఠశాలలకు బయోమెట్రిక్ విధానం ద్వారా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతాన్ని తెలుసుకునేందుకు ప్రభుత్వం బయోమెట్రిక్ యంత్రాలను మంజూరు చేసింది. మిగితా 394 పాఠశాలల్లో రెండో విడతలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

ప్రశ్న: మధ్యాహ్న భోజనం అమలులో కొత్త విధానం ఎలా ఉంది?

డీఈవో: విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి వారానికి మూడు రోజులు కోడిగుడ్లతో పాటు నాణ్యమైన భోజనం పిల్లలకు అందిస్తున్నాము. గతం కంటే ఎక్కువ విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు.

ప్ర: విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం కోడి గుడ్డుతో వడ్డించే మూడురోజులు నీళ్ల సాంబారుతో భోజనం పెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి...?

డీఈవో: వారానికి మూడు రోజులు గుడ్డు వడ్డించినప్పుడు నాణ్యత తగ్గిందనడంలో వాస్తవం లేదు . కానీ, కోడిగుడ్డు పెటిన్నరోజు వెజిటెబుల్ సాంబర్‌తో భోజనం చేయాల్సి వస్తుంది. గుడ్డు పెట్టని రోజు పప్పు, సాంబర్‌తో వడ్డిస్తున్నారు. ప్రత్యక్షంగా మధ్యాహ్నభోజన తనిఖీలకు వెళ్లినప్పుడు అక్కడే భోజనం చేస్తాను. ఎక్కడికి వెళ్లినా వంట బాగా చేస్తున్నారు.

ప్రశ్న: పాఠశాలల్లో విద్యావిధానాన్ని ఎలా బలోపేతం చేస్తారు?

డీఈవో: త్రీఆర్ఎస్ ద్వారా విద్యావిధానాన్ని బలోపేతం చేస్తాం. ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఈ విధానంపై 60 రోజుల పాటు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు విద్యార్థులకు (త్రీఆర్ ఎస్) చతుర్విధ ప్రక్రియ విధానంతో బోధించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తాం.

ప్రశ్న: జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులు ఎన్ని ఖాళీలున్నాయి?

డీఈవో: జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ పోస్టులు 140 ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తాము. ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టులలో విద్యావలంటీర్లను నియమించాం.

ప్రశ్న: విద్యావలంటీర్ల పోస్టులలో ఎంఈవోలు అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై మీ అభిప్రాయం...?

డీఈవో: విద్యావలంటీర్ల పోస్టుల నియామకంలో ఎలాంటి అవకతవకలు జరగలేదు. మెరిట్, రోస్టర్ ప్రకారమే భర్తీ చేశాం.


ప్రశ్న: ఉపాధ్యాయులపై పర్యవేక్షణ ఎలా ఉంది.?

డీఈవో: ఉపాధ్యాయులపై పర్యవేక్షణ కోసం ప్రభుత్వం జిల్లాకు ఇద్దరు సెక్టోరియల్ అధికారులను నియమించింది. ఉపాధ్యాయులపై పర్యవేక్షణను సెక్టోరియల్ అధికారులే చూసుకొనిపై అధికారులకు నివేదిక పంపిస్తారు. సెక్టోరియల్ అధికారులలో ఒకరు కేజీబీవీ పాఠశాలలను, ఇంకొకరు అకాడమిక్ మానిటరింగ్ చేస్తారు. దీంతో ఉపాధ్యాయలుపై మరింత పర్యవేక్షణ పెరుగుతుంది.

స్వరాష్ట్రంలో సంప్రదాయ కళలకు జీవం

- ఒగ్గుకథలో చుక్క సత్తయ్య మేరునగధీరుడు
- 'చుక్క' గురుపూజోత్సవ సభలో ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

లింగాలఘణపురం: సీమాంధ్రుల పాలనలో కనుమరుగైపోయిన తెలంగాణ సంప్రదాయ కళలు తిరిగి స్వరాష్ట్ర పాలనలో సీఎం కేసీఆర్ కృషితో జీవం పోసుకుని తన అస్తిత్వాన్ని చాటుకున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. గురువారం లింగాలఘణపురం మండలం మాణిక్యాపురం గ్రామంలో ఒగ్గుకథా కళాసామ్రాట్ డాక్టర్ చుక్క సత్తయ్యను ఆయన శిష్య బృందంతో పాటుగా చండీశ్వరా ఒగ్గు కథ సేవాసమితి ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఒగ్గు కళాకారుడు చుక్కరవి అధ్యక్షత వహించగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై చుక్క సత్తయ్యను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చుక్క సత్తయ్య ఒగ్గుకథలో మేరునగధీరుడిగా గుర్తింపు పొంది తెలంగాణ కళలను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్పవ్యక్తి అన్నారు. తెలంగాణ సాధనోద్యమంలో ఒగ్గుకళాకారులు కీలకంగా పనిచేసి ఉద్యమానికి ఉప్పందించిన వ్యక్తుల్లో చుక్క సత్తయ్య పాత్ర కీలకమన్నారు. కళలను కళాకారులను గౌరవించేందుకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యతను కల్పించడమే కాకుండా తెలంగాణ ఒగ్గుకళలు, జానపద కళారూపాలకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. చుక్క సత్తయ్యలాంటి కళాకారులు తెలంగాణ రాష్ట్రానికి ఎంతో అవసరమని ఆయన నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా వేలాది మంది కళాకారులు ఎదగడం అభినందనీయమన్నారు. గల్లీ నుంచి ఢిల్లీదాకా ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ఇక్కడి ప్రజల అవస్థలను ఎప్పటికప్పుడు తమ కళారూపాల ద్వారా చాటిచెప్పిన గొప్పవ్యక్తుల్లో చుక్క సత్తయ్య అగ్రగణ్యుడన్నారు. ఇలాంటి కళాకారులను ప్రభుత్వం సముచితంగా గౌరవించేందుకే తెలంగాణ బాషాసంస్కృతి మండలి ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాలు నిర్వహిస్తూ కళలను, కళాకారులను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. కరువు ప్రాంత జనగామ గొప్పతనాన్ని దశదిశలా చాటి ఇక్కడి కీర్తిపతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగురవేయడం ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం చుక్క సత్తయ్యను ఆయన శిష్య బృందం పాదపూజ చేసి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గంగసాని రంజిత్‌రెడ్డి, సర్పంచ్‌లు విజయ్‌భాస్కర్, మదార్, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మీసాల కృష్ణ, గంగసాని భాగ్యమ్మ, రేగు అంజయ్య, నాయకులు సేవెల్లి సంపత్, బొల్లంపల్లి నాగేందర్, చిట్ల ఉపేందర్‌రెడ్డి, ఊడ్గుల భాగ్యలక్ష్మి, మర్రి భాస్కర్‌రెడ్డి, చౌదరిపల్లి శేఖర్, దూసరి గణపతి, చంద్రయ్య, ముత్తినేని ఉపేందర్, కూకట్ల మల్లయ్య, వట్టిపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న చుక్క సత్తయ్య






గురుపూజోత్సవానికి హాజరైన ప్రజలు, చుక్క సత్తయ్య సన్మాన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

రేపు సైన్స్ కాంగ్రెస్‌పై టీచర్లకు శిక్షణ

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: జనగామ ఏకశిలా బీఈడీ కళాశాలలో 5న మధ్యాహ్నం 2 గంటలకు 25వ జాతీయ సైన్స్ కాంగ్రెస్‌పై అవగాహన కోసం డీఈవో యాదయ్య ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా సైన్స్ అధికారి గౌసియా బేగం తెలిపారు. గురువారం ఘన్‌పూర్‌లో ఆమె మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యూపీఎస్‌లు, హైస్కూళ్లకు చెందిన సైన్స్ టీచర్లకు ఈ శిక్షణ ఇస్తారన్నారు. హెచ్‌ఎంలు, ఎంఈవోలు ప్రతీ స్కూల్ నుంచి ఒక సైన్స్ టీచర్ హాజరయ్యేలా చూడాలన్నారు. అక్టోబర్ నెలలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సైన్స్ కాంగ్రెస్ కోసం విద్యార్థులను తయారు చేయడంపై అవగాహన కల్పిస్తారన్నారు.

నేడు లక్ష గాజుల అలంకరణతో సంతోషిమాత దర్శనం



కొలువుదీరిన సంతోషిమాత అమ్మవారు

జనగామ కల్చరల్: శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని జనగామ జిల్లా కేంద్రం లోని సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు పార్నంది శ్రీనివాసశర్మ గురువారం తెలిపారు. శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా సంతోషిమాత అమ్మవారిని లక్ష గాజులతో అలంకరించారు. కాగా శుక్రవారం ఉదయం నుంచే అమ్మవారి దర్శనం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శ్రీనివాస శర్మ తెలిపారు.

భూరికార్డుల ప్రక్షాళనకు సహకరించాలి

జాయింట్ కలెక్టర్ వనజాదేవి


భూరికార్డుల ప్రక్షాళనపై అధికారులకు సూచనలిస్తున్న జేసీ

కొడకండ్ల: భూరికార్డుల ప్రక్షాళనకు అందరూ సహకరించాలని జాయింట్ కలెక్టర్ ఎం.వనజాదేవి మండల ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని నర్సింగాపురం గ్రామసభలో ఆమె మాట్లాడుతూ భూ రికార్డులు రాష్ట్రవ్యాప్తంగా సరిచేసి ఈ పాసుబుక్‌లు ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం భూప్రక్షాళన కార్యక్రమం చేపట్టిందన్నారు. మండలంలోని ప్రతీ గ్రామంలో ముందుగా డప్పు చాటింపు వేయించి గ్రామసభలు నిర్వహించి రికార్డులను సరి చేస్తారని, భూమి కబ్జాలో, పహణీలో అసలు యజమాని పేరు ఉండాలని తెలిపారు. అంతకుముందు ఆమె మండల కేంద్రంలోని పౌరసరఫరా గోదాంలో తనిఖీ చేశారు. 50 కిలోల బియ్యం బస్తా 2 రెండు కిలోల బరువు తక్కువ వస్తుందని డీలర్లు ఫిర్యాదు చేయటంతో బస్తాలను తూకం వేయించి పరిశీలించారు. రేషన్‌బియ్యం తినని వారు తీసుకోవద్దని, ప్రభుత్వం 22 రూపాయలు వెచ్చించి ఒక రూపాయికి ప్రజలకు అందిస్తున్నందున వాటిని వృథా చేయవద్దన్నారు. ఆహార భద్రత కార్డులు అవసరం లేనివారు స్వచ్ఛందంగా వదులుకోవచ్చని తెలిపారు.

వసతిగృహాలు తనిఖీ చేసిన జేసీ

మండలకేంద్రంలోని ఎస్సీ బీసీ హాస్టల్స్‌ను ఆమె తనిఖీ చేశారు. ఎస్సీ హాస్టల్‌లో వార్డెన్ అందుబాటులో లేకపోవటంతో పాటు రికార్డులు ఉన్న రూముకు తాళం వేసుకొని పోవటంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ వసతిగృహంలో వార్డెన్ సాంబయ్య అందుబాటులో ఉన్నా రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవటం, అవసరమైనన్ని మరుగుదొడ్లు ఉన్నా, కొత్తవి అనవసరంగా నిర్మిస్తుండటంపై జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వెంట తహసీల్దార్ ఎంఏ హమీద్, డిపోమేనేజర్ దేవదాసు, ఇన్‌చార్జి డీటీ రవీందర్ ఉన్నారు.

చిలుపూర్‌లో..

చిలుపూర్: భూమి రికార్డుల సవరణల కోసం గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గంగాభవాని సూచించారు. మండలంలోని వెంకటాద్రిపేటలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె మాటాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన సవరణలు, బై నంబర్లు, రికార్డుల్లో తప్పులు ఉంటే సదస్సుల్లో అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజమహేందర్‌రెడ్డి, ఎమ్మార్వై సురేష్, వీఆర్వోలు ప్రేంసాగర్, రాజేశ్వర్ తదితరులున్నారు.

నీటి తొట్టెలో పడి బాలుడి మృతి



లింగాలఘణపురం: మండలంలోని కళ్లెం గ్రామంలో గురువారం రాత్రి ప్రమాదవశాత్తు నీటి తొట్టెలో పడి మోతె గణేష్(2) అనే బాలుడు మృతిచెందాడు. గ్రామానికి చెందిన వెంకటేష్-సారమ్మ దంపతులకు ముగ్గురు కూమార్తెలు, ఇద్దరు కుమారులు కాగా చిన్న కుమారుడు ఇంటి వద్ద ఆడుకుంటూ వెళ్లి నీటితొట్టెలో పడిపోగా తల్లిదండ్రులు గమనించలేదు. దీంతో ఊపిరాడక బాలుడు అక్కడికక్కడే మృతిచెందాడు.

అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య



రఘునాథపల్లి రూరల్: మండలంలోని జాఫరగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రామన్నగూడానికి చెందిన పేరబోయిన వీరస్వామి (35) అనే యువరైతు అప్పుల బాధ భరించలేక గురువారం పంటచేను వద్ద పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్థుల కథనం ప్రకారం వీరస్వామికి ఎకరంన్నర భూమి ఉండగా, దానికి తోడు మరో మూడెకరాలు కౌలుకు తీసుకుని రెండేళ్లుగా వ్యవసాయం చేస్తున్నాడు. అయితే వ్యవసాయంలో వరుసగా ఆశించిన దిగుబడి రాకపోవగా చేసిన అప్పులు అధికం కావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డట్టు చెప్పారు. ఉదయం వ్యవసాయ పనులకు వెళుతున్నానని ఇంట్లో చెప్పి చేను వద్దకు వెళ్లి అక్కడే పురుగుల మందు తాగి పడిపోయిన వీరస్వామిని గమనించిన స్థానిక రైతులు వెంటనే ప్రథమచికిత్స కోసం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. అనంతరం పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య భాగ్య, ఇద్దరు పిల్లలు, తల్లిదండ్రులున్నారు. ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం చేసి మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

కోతుల దాడిలో ప్రైవేట్ ఉద్యోగికి తీవ్రగాయాలు

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్క్ సమీపంలో ఓ ప్రైవేటు చిట్‌ఫండ్ వద్ద కోతులు దాడి చేయడంతో చిట్స్ ఉద్యోగికి తీవ్రగాయాలైన సంఘటన గురువారం జరిగింది. ఉద్యోగి శ్రవణ్ కుమార్‌పై కోతులు దాడి చేయడంతో గాయపడిన అతణ్ని చికిత్స కోసం ప్రైవేటు ఆస్పత్రి తరలించారు. పట్టణంలో కోతుల దాడులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని పలువురు వాపోయారు.

హైనా దాడిలో దుడ్డె మృతి


మృతి చెందిన దుడ్డె

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెంలో గురువారం తెల్లవారుజామున హైనా దాడిలో మర్రి నాగయ్యకు చెందిన ఏడాది దుడ్డె మృతి చెందింది. బాధిత రైతు కథనం ప్రకారం రోజు మాదిరిగా తన వ్యవసాయ బావి వద్ద పశువులను కట్టేసి ఇంటికి వచ్చాడు. గురువారం తెల్లవారుజామున పాలు పిండేందుకు వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా రక్తపు మడుగులో దుడ్డె మృతి చెంది ఉందని తెలిపారు. మూడేళ్లుగా జరుగుతున్న సంఘటనలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆవుదూడలు, దుడ్డెలపై దాడి చేసేది హైనాగా గుర్తించిన అటవీ శాఖ అధికారులు బోన్లు పెట్టి వాటిని పట్టుకుంటామని చెప్పి ఏళ్లు గడుస్తున్నా హైనాను పట్టుకోవడం కాదుకదా ఎక్కడా బోన్లు పెట్టిన దిక్కు లేదని సీపీఎం మండల కార్యదర్శి ఎన్నకూస రాంనర్సయ్య ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హైనాలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఒంటరితనం భరించలేక వృద్ధుడి ఆత్మహత్య

ఐనవోలు(వరంగల్ అర్బన్): వృద్ధాప్యంలో తోడుగా ఉండాల్సిన భార్య మరణం ఆ వృద్ధుడిని కలిచివేసింది. భార్య జ్ఞాపకాలు మరిచిపోలేక, ఒంటరి జీవితాన్ని భరించలేక జీవితంపై విరక్తితో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వెంకటాపూర్‌లో జరిగింది. జఫర్‌గఢ్ ఎస్సై రాజన్‌బాబు కథనం ప్రకారం కల్వాల వెంకటయ్య(70) గురువారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు వెంకటయ్య భార్య సోమక్క ఆరు నెలల కిందట మృతిచెందింది. వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కుమారులు లేకపోవడంతో మనువడిని పెంచుకున్నాడు. వృద్ధుడు మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. కూతురు సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

‘సోదర ప్రేమకు ప్రతీక రక్షాబంధన్ ’


రాఖీలు కడుతున్న విద్యార్థులు

జనగామ కల్చరల్: సోదర ప్రేమకు ప్రతీకగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమని వీబీఐటీ డైరెక్టర్ పి.యాదగిరిరెడ్డి అన్నారు. గురువారం జనగామ మండలం పెంబర్తిలోని విద్యాభారతి ఇంజనీరింగ్ కళాశాలలో వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదగిరిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు ఎం.బాలసిద్ధయ్య ప్రధాన వక్తగా హాజరయ్యారు. అక్కచెల్లెల్లు సోదరులకు రక్షాబంధనం చేసి వారి ప్రేమ, అనురాగం, ఆత్మీయతను వ్యక్తం చేసే పవిత్రమైన అనుబంధాన్ని తెలిపేదే ఈ పండుగ అన్నారు. ఈ సందర్భంగా చైనా వస్తువులను బహిష్కరించాలని ప్రమాణం చేయించి ప్రమాణపత్రంపై సంతకాలు చేయించారు. కార్యక్రమంలో దొంతుల శేఖర్, క్రీడాభారతి అధ్యక్షుడు రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాలకుర్తి: 2017-18 సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలందిస్తుందన్నారు. అర్హులైన ఎస్సీ అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

సబ్సిడీపై గడ్డిగింజలు

చిలుపూర్: గొర్రెల అభివృద్ధి పథకంలో భాగంగా ప్రభుత్వం సబ్సిడీపై గడ్డిగింజలను పంపిణీ చేస్తుందని మండల పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. గురువారం మల్కాపూర్ పశువైద్యశాలలో ఆయన మాట్లాడుతూ గొర్రెల మేతకు సంబంధించి స్టైలో హెమాట అనే గడ్డి రకానికి చెందిన గింజలను 75 శాతం సబ్సిడీతో ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. ఈ గడ్డిలో అధిక పోషకాలు ఉంటాయని గొల్లకుర్మలు కేవలం 31 రూపాయలు చెల్లించి రెండు కిలోల ప్యాకెట్ తీసుకోవచ్చన్నారు.

విత్తనోత్పత్తిని పెంచుకోవాలి

రైతులకు సూచించిన ఏవో అనురాధ


రైతు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో అనురాధ

స్టేషన్‌ఘన్‌పూర్: ఫౌండేషన్ సీడ్‌గా ఇచ్చిన దిగుబడిని రాబోయే మూడు సంవత్సరాలకు సరిపడా విత్తనోత్పత్తిని పెంచుకోవాలని మండల వ్యవసాయాధికారి అనురాధ వివరించారు. మండలంలోని పాంనూర్‌ను సీడ్ గ్రామంగా ఎంపిక చేసిన వ్యవసాయ శాఖ ద్వారా అందించిన ఆర్ఎన్ఆర్ 15048 రకం వరి విత్తనాల నారుమళ్లను పరిశీలించి మెళుకువలను వివరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడి పొందలన్నారు. ఈ రకం దిగుబడిని రానున్న మూడేళ్లకు సరిపడా విత్తనాలుగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవోలు శశికుమార్, ప్రసన్నలక్ష్మి, రైతులు సంపత్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మహేందర్, యాదగిరి తదితరులున్నారు.

పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన లయన్స్ క్లబ్


రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: లయన్స్ జిల్లా వైస్ గవర్నర్ కేసీ జాన్‌బన్నీ 50వ జన్మదినం పురస్కరించుకుని గురువారం క్లబ్ ఆధ్వర్యంలో కరుణాపురం ఎయిడ్స్ నివారణ కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్ జాన్‌బన్నీ మాట్లాడుతు పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పేదలకు చేయూతనిచ్చే కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, మొక్కల పెంపకం తదితర కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ ఘన్‌పూర్ అధ్యక్షుడు మాచర్ల సత్యనారాయణ, పి.వెంకటేశం, జి.సంపత్, ఎం.ఉపేందర్, హరికిషన్‌రెడ్డి, గన్ను రమేశ్, ఎమ్డీ ఖాజా తదితరులున్నారు.

నేడు ‘శ్రీవాణి’లో అభిషేకం

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని శ్రీవాణి గురుకులంలో శ్రావణ శుక్రవారంను పురస్కరించుకుని శ్రీ సరస్వతీ మాత ఆలయంలో అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు గురుకులం కార్యదర్శి కందికొండ రంగయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

గిర్క తాటి మొక్కల పంపిణీ

దేవరుప్పుల: మండలంలోని సీతారాంపురంలో గురువారం గీత కార్మికులకు గిర్కతాటి మొక్కలను సర్పంచ్ బస్వ మల్లేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక చొరవ తీసుకొని గిర్క తాటి మొక్కలను తెప్పించారన్నారు. గిర్క తాటి మొక్కలు ఈతచెట్లలాగా పెరుగుతాయని వాటిని ఎక్కే అవసరం లేదన్నారు. ఈదులను గీసినట్లే వీటిని గీయ వచ్చన్నారు. మొక్కలను సంరక్షించుకుంటే ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుడుగుంట్ల మల్లయ్య, ఎంపీటీసీ బస్వ వెంకన్న, గీత కార్మిక సంఘం ప్రతినిధులు బస్వ సోమయ్య, తొర్రునూరి వెంకటయ్య, బస్వ అంజయ్య పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి



పెద్ది రజిత రాజిరెడ్డి,
సర్పంచ్, మచ్చుపహడ్

ప్ర: గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు?

జ: గ్రామంలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్లు వేశాం. రూ. 5 లక్షలతో శ్మశాన వాటిక నిర్మించాం. నీటి సరాఫరా, పారిశుధ్యం చర్యలు ఎప్పటికప్పుడు చేపడుతున్నాం.

ప్ర: ఇంటి పన్నులు ఎంత శాతం వసూలు చేశారు?

జ: వంద శాతం ఇంటి పనులు వసూలు చేశాం.

ప్ర: వీధి లైట్లు ఎప్పటికప్పుడు మారుస్తున్నారా?

జ: ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో రూ. 5 లక్షలతో అన్ని వీధుల్లో ఎల్‌ఈడీ లైట్లు వేశాం.

ప్ర: గ్రామంలో హరితహారం ఏవిధంగా నిర్వహిస్తున్నారు?

జ: ఇప్పటికే గ్రామంలో 50 వేలకు పైగా సీడ్ బాల్స్ వేశాం. మొక్కలు నాటడంలో కూడా లక్ష్యాన్ని చేరుకుంటాం.

- నర్మెట

నరక దారులు

- మట్టి రోడ్లు నయం..
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

నర్మెట: మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న సీసీ రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. సీసీరోడ్లపై అడుగడుగునా గుంతలు పడి కంకర తేలడంతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. అంతర్గత రోడ్లు ఆధ్వానంగా మారడంతో మండల కేంద్రం వాసులు నరకం చూస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు, ఎస్సీ కాలనీలో, ఉన్నత పాఠశాల నుంచి గ్రామ పంచాయతీ వరకు సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మజీద్‌గడ్డ వద్ద రోడన్ని పాడయి ఇబ్బందికరంగా మారాయి. సీసీరోడ్ల కంటే మట్టి రోడ్లు నయమని ప్రజలు అంటున్నారు. మెయిన్ రోడ్డుకు వెళ్లాలంటే ఈదారి గుండానే వెళ్లాలి. దీంతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గుంతల రోడ్లపై పట్టింపు కరువు

గుంతలు, కంకర తేలిన సీసీ రోడ్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామ పంచాయతీ అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. గుంతల రోడ్లతో వాహనాలు దెబ్బతింటున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ సైతం పూర్తిగా అధ్వానంగా ఉండడంతో వీధుల్లో దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. యాదవ కాలనీల్లో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంది.



నర్మెటలోని ఎల్లమ్మ బజారులో కంకర తేలిన సీసీ రోడ్డు

మంచినీళ్ల బజార్ సైడ్ ఉన్న వీధుల్లో సీసీ రోడ్లు లేక బురద రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పట్టించుకొని ప్రజల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సీసీరోడ్లను మరమ్మతు చేయాలి: బెడుదం సుధాకర్, గ్రామస్థుడు



మండల కేంద్రంలో సీసీరోడ్లు గుంతలు పడి కంకర తేలడంతో రోడ్డుపై ప్రయాణించాలంటే సాహసమే చేసిన ట్టే. సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎండోస్తే దుమ్ము, వానోస్తే బురద అన్నట్లుగా తయారైంది. వాహనాలు దెబ్బతింటున్నాయి. అధికారులు సీసీ రోడ్లను మరమ్మతు చేయించాలి.

'భూసమస్యలు పరిష్కరించుకోవాలి'

బచ్చన్నపేట: చిన్న పనులకు కూడా రైతులు కార్యాలయం చుట్టూ తిరిగి ఇబ్బందులు పడకూడదనే రెవెన్యూ యంత్రాంగం గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తోందని తహసీల్దార్ విజయభాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని సాల్వాపూర్ గ్రామంలో మండల రెవెన్యూ అధికారులచే శిబిరం ఏర్పాటు చేసి రైతుల వద్ద నుం చి అభ్యంతరాలు స్వీకరిస్తూ పరిష్కరించారు. కంప్యూటర్, ప్రింటర్‌లను సైతం వెంట తీసుకుని వచ్చి పహణీలు, 1బీ, కార్యాలయ నోట్‌లు, ఇతర సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మార్ఐ షాకీర్, పలు గ్రామాల వీఆర్వోలు, సర్పంచ్ చంద్రకళ హరిబాబు, డీలర్ తిరుపతిగౌడ్, రెవెన్యూ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

8న బోనాల పండుగ

కొడకండ్ల: మండల కేంద్రంలో ఈ నెల 8న బోనాల పండుగ నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం వారు మాట్లాడుతూ 8న బోనాల పండుగ, 9న భైరవమూర్తి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించనున్నట్లు తెలిపారు.

బాధ్యతలు స్వీకరణ

జనగామ రూరల్ : మండలంలోని గానుగుపహడ్, గోపిరాజుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న జి. చంద్రశేఖర్‌కు ఎర్రగొల్లపహడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఈవోపీఆర్డీ జి. కతలప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కార్యదర్శిగా ఆయన భాధ్యతలు స్వీకరించారు.

'వెంకట్‌తండాకు బంజర పంచాయతీగా పేరు పెట్టాలి'

తరిగొప్పుల: మండలంలోని అంకుషాపూర్ శివారులోని వెంకట్‌తండాకు బంజర తండాగా నామకరణం చేసి గ్రామ పంచాయతీగా ప్రకటించాలని తండావాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అంకుషాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వెంకట్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు పూల్‌సింగ్, లచ్యా, రెడ్యానాయక్, రవి, రాజు, బాలు, మహేందర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కొడకండ్ల: మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులు గురువారం ప్రారంభించినట్లు స్థానిక సర్పంచ్ విజయమ్మ తెలిపారు. మండల కేంద్రంలో ముత్యాలమ్మ గుడి దగ్గర ఈజీఎస్ ఫండ్ నాలుగు లక్షల ముప్పైవేల రూపాయలు, గ్రామపంచాయతీ ఫండ్ లక్షా ఇరవై వేలు కలిపి ఐదు లక్షల యాభైవేల రూపాయలతో ఈ రోడ్డు నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఎఫ్ఏ జంగిలీ సురేష్ పాల్గొన్నారు.

నేడు టీడీపీ మండల కమిటీ సమావేశం

జనగామ టౌన్: తెలుగుదేశం పార్టీ జనగామ మండల విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 4న జిల్లా కేంద్రంలో జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ పరుశరాములు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నూతన కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు కొండం మధుసూధన్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. పార్టీ గ్రామ శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

' ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం'

నర్మెట: ప్రతీ ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించుకొని ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని కన్నెబోయినగూడెం గ్రామ సర్పంచ్(సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు) కంతి రాజలింగం గ్రామ మహిళలకు సూచించారు. గురువారం కన్నెబోయినగూడెం గ్రామంలో మహిళ సంఘాల సభ్యులకు మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలో 145 మరుగుదొడ్లకు 120 మరుగుదొడ్లు నిర్మించుకున్నట్లు తెలిపారు. మరో 25 నిర్మిస్తే గ్రామంలో 100 శాతం నిర్మాణం పూర్తవుతుందన్నారు.

జిల్లాలో కన్నెబోయినగూడెం గ్రామాన్ని ఆదర్శంగా నిలుపాలన్నారు. ఆగస్టు 10వ తేది లోపు మిగిలిన మరుగుదొడ్లన్ని నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుజాత, గ్రామ కార్యదర్శి కనకయ్య, సీసీ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

'గ్రామ సమస్యలు పరిష్కరించాలి'

జనగామ రూరల్: గ్రామంలో పేరుకపోయిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి పొత్కనూరి ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని సిద్దెంకిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి పైప్‌లైన్ పగిలి నీరు కలుషితం కావడంలో ప్రజలు రోగాల భారీన పడే ప్రమాదం ఉందన్నారు. డ్రెయినేజీ, మురికి కాలువల నిర్వహణ సరిగా లేక దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయని ఆరోపించారు. ఫాగింగ్ చేసి దోమల బెడద నుంచి ప్రజలను రక్షించాలని, మంచినీటి ట్యాంకులో బ్లీచింగ్ పౌడర్ వేసి నీటిని శుభ్రపర్చాలని డిమాండ్ చేశారు. వీధుల్లో , రోడ్ల వెంబడిఉ పెరిగిన ముళ్ల చెట్లను తొలగించాలని, వీధి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గురిజాల లక్ష్మీనర్సింహారెడ్డి, శాఖా కార్యదర్శి జంగ మణెమ్మ, విప్లవరెడ్డి, చామకూర రాజిరెడ్డి, గడిపె నర్సయ్య, పెద పాటి యాదగిరి పాల్గొన్నారు.



సిద్దెంకిలో వీధులు పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భూమిహక్కు రికార్డుల ప్రక్షాళన



సింగరాజుపల్లిలో భూమి హక్కు రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

దేవరుప్పుల: మండలంలోని గొల్లపల్లి, సింగరాజుపల్లి గ్రామాలలో గురువారం భూమి హక్కు రికార్డులపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో తహసీల్దార్ భైరి వీరస్వామి మాట్లాడుతూ భూమి హక్కుల రికార్డులు సరిచేసి ఆన్‌లైన్‌లో చేసేందుకు వీలుగా ఉండేందుకు తప్పులు దొర్లకుండా ముందస్తు ప్రక్షాళన జరుపుతున్నామన్నారు. తప్పులు ఉన్నవారు సరిచేసుకోవాల్సిందిగా కోరారు. అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ లింగాల రమేష్‌రెడ్డి, డీటీ దేవ్‌సింగ్, ఆర్ఐ భద్రయ్య, సర్పంచ్ అంగడి యాదగిరి, ఎంపీటీసీ అంగడి సారమ్మ, ఉపసర్పంచ్ కత్తుల విజయ్, వీఆర్వోలు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలకు స్థల పరిశీలన

మండలంలోని సీతారాంపురం, కడవెండి, ధరావత్‌తండ, గొల్లపల్లి, మన్‌పహాడ్ గ్రామాలలో గురువారం శ్మశాన వాటికలు, చెత్త డంప్‌యార్డులు నిర్మాణాలకు తహసీల్దార్ వీరస్వామి స్థల పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతీ గ్రామంలో శ్మశాన వాటిక, చెత్తడంప్ యార్డుల నిర్మించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రతీ గ్రామంలో స్థలాలు పరిశీలిస్తున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమా మహేశ్వర్, ఏపీవో శ్రీనివాస్, సర్పంచ్ బస్వ మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

' సీఎం వ్యాఖ్యలు గర్హనీయం'

జనగామ టౌన్: పాలక ప్రభుత్వాల వినాశకర విధానాలపై పోరాడే కమ్యూనిస్టులపై సీఎం కేసీఆర్ దివాళ కోరు విమర్శలు చేయడం గర్హనీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఉడుత రవి యాదవ్ ఖండించారు. జనగామ పార్టీ కార్యాలయంలో బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉడుత రవియాదవ్ మాట్లాడారు. వినాశకర పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో మోకు కనకారెడ్డి, బూడిద గోపి, జిల్లెల సిద్దారెడ్డి, ఇర్రి అహల్య, పిట్టల కుమార్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్న పేట: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గురువారం సీపీఎం మండల కమిటీ కార్యదర్శి గొల్లపల్లి బాపురెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పాదయాత్ర చేయగా ప్రజల నుంచి వచ్చిన స్పందనను తట్టుకోలేక సీఎం సహనం కోల్పోయి మాట్లాడారన్నారు. సమావేశంలో బెల్లంకొండ వెంకటేష్, రామగళ్ల బాబు, సందెల రాము, కంత్రి అయిలయ్య, రంగు బాలకృష్ణ, రాంరెడ్డి, సమ్మయ్య పాల్గొన్నారు.

నేడు బుగులు వెంకన్న ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం

చిలుపూర్: నేడు శ్రావణ శుక్రవారం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించనున్నట్లు దేవాలయ ప్రధాన అర్చకుడు సౌమిత్రి శ్రవణకుమారాచార్యులు తెలిపారు. గురువారం వరలక్ష్మి వ్రతానికి హాజరయ్యే దంపతులకు ఉచితంగా పూజా సామగ్రి అందిస్తామన్నారు. వ్రతంలో పాల్గొనే దంపతులు శుక్రవారం ఉదయం పదిగంటల్లోగా కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని, కేవలం పూజకు సంబంధించిన కలశం, చెంబు మాత్రమే వెంట తెచ్చుకోవాలని సూచించారు. సమావేశంలో దేవాలయ ఈవో చెరుకు జయశంకర్, చైర్మన్ మూల నాగరాజు, పూజారి రవిశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి



మల్లం శ్రీనివాస్, ఎంపీటీసీ, తిమ్మంపేట

ప్ర: ఎంపీటీసీగా మీ పరిధిలో ఎన్ని గ్రామాలున్నాయి?

జ: తిమ్మంపేట, తమ్మడపల్లి(ఐ) రెండు గ్రామాలున్నాయి.

ప్ర: రెండు గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలేంటి?

జ: అంతర్గత రోడ్లు, పారిశుధ్యం, సైడ్ కాల్వల సమస్యలున్నాయి. వాటి పరిష్కారానికి నివేదికలు పంపించాం. ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే రాజయ్య సహకారంతో రెండు గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

- జఫర్‌గడ్

కరుణించని వరుణుడు

- ఎండుతున్న ఆరుతడి పంటలు
- చెరువులు, కుంటలను గోదావరి నీళ్లతో నింపాలంటున్న రైతులు

స్టేషన్‌ఘన్‌పూర్: వర్షాకాలం మొదలై రెండు నెలలు గడిచినా వరుణదేవుడు స్టేషన్‌ఘన్‌పూర్ మండలంపై కరుణ చూపడంలేదు. ఫలితంగా మండలంలోని చాలా గ్రామాల చెరువులు, కుంటల్లో చుక్క నీరు లేక కళావిహీనంగా దర్శనమిస్తున్నాయి. కాలం, కార్తులు సగం కరిగిపోయినా వర్షాలు పడే అవకాశం లేక, నిత్యం కరువు బారిన పడే ఈ ప్రాంతానికి ఇక గోదావరి నీళ్లే దిక్కు అవనున్నాయి. మండలంలోని సముద్రాల, ఇప్పగూడెం, తాటికొండ, కొత్తపల్లి, మీదికొండ, రాఘవాపూర్, మండల కేంద్రంలోని కుంటల్లో పశువులు తాగేందుకు కూడా చుక్క నీరు లేదు. దీంతో వర్షాధారంపై వేసిన పత్తి, మిర్చి, ఇతర వాణిజ్య పంటలు తప్ప ఇప్పటికీ వరి నాట్లు వేయలేదు. వేసిన ఆరుతడి పంటలు నీరు ఎండిపోతున్నాయి. దీంతో ఖరీఫ్‌సాగుపై రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఇప్పటికీ సరిగ్గా వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటలను ఇక గోదావరి జలాలలో నింపాల్సిందేనని రైతులు కోరుతున్నారు. దేవాదుల ప్రాజెక్టు కింద ఉన్న స్టేషన్‌ఘన్‌పూర్, మల్లన్నగండి రిజర్వాయర్లను నింపే క్రమంలో చెరువులు, కుంటలను కూడా నింపాలని ప్రజలు వేడుకుంటున్నారు.



నీరు లేని మండల కేంద్రంలోని పుట్టలమ్మ చెరువు



నీటి బొట్టు కానరాని మీదికొండ రెడ్డితుమ్మని కుంట

పత్తి పంట పోయినట్లే: జాబ్ శంకర్, ఛాగల్



వానలు సరిగ్గా లేక పత్తులు ఎండిపోతున్నయి. ఇప్పటికే రెండు మూడు సార్లు మందు పెట్టినం, కలుపు తీసినం కానీ వానలు పత్తకు లేవాయె. రెండు మూడు రోజులు ఇట్టనే ఉంటే పత్తులు మొత్తం దెబ్బతింటయి.

చెరువులు నింపాలి: ఎదునూరి మల్లయ్య, తాటికొండ



ఇప్పటికే కాలం సగం దాటింది. ఐనా వర్షం పడే మోఖా కనిపిస్తలేదు. గోదావరి నీళ్లతో చెరువులు, కుంటలు నింపితే బావులు, బోర్లు కొంత మెరుగవుతాయి. ప్రభుత్వం వెంటనే చెరువులు, కుంటలు నింపాలి.

పంటలను కాపాడాలే: ఎస్. నాగయ్య, క్రిష్ణాజిగూడెం



వానలు లేక ఎండిపోయే దశకు వచ్చిన పంటలను కాపాడేందుకు గోదారి నీళ్లతో చెరువులను నింపాలె. పైపులైన్లకు గేటు వాల్లు పెట్టి గోదారి నీళ్లు విడిచి మా ఊళ్లలో చెరువులు, కుంటలు నింపాలె. అట్లయినా పంటలు కాపాడుకుంటం.

9న మండల సర్వసభ్య సమావేశం

స్టేషన్‌ఘన్‌పూర్: మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 9న జరుగనున్నట్లు ఎంపీపీ వంగాల జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో రవీందర్ తెలిపారు. గురువారం వారు ఇక్కడ మాట్లాడుతూ రానున్న మూడు నెలల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు గత మూడు నెలల్లో చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించే ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు.

6న పాలకుర్తిలో..

పాలకుర్తి: 6న పాలకుర్తి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ సభకు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలన్నారు. ఈసభకు ఎమ్మెల్యే దయాకర్‌రావు హాజరవుతారన్నారు.

'మొక్కల సంరక్షణ అందరి బాధ్యత'



మొక్కలు నాటుతున్న ఏసీపీ దుర్గయ్యయాదవ్

జఫర్‌గడ్: హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను ఆశ్రమంలోని పిల్లలు తీసుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ దుర్గయ్యయాదవ్ అన్నారు. మూడోవిడత హరితహారంలో భాగంగా మండల కేంద్రంలోని మా ఇల్లు ప్రజాదరణ అనాథ ఆశ్రమంలో గురువారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో నాటిన ప్రతీ మొక్క పసిపిల్లలతో సమానమన్నారు. కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ ఆదినారాయణ, ఎస్సై ఎస్.రాజన్‌బాబు, ఆశ్రమం నిర్వాహకురాలు గాదె పుష్ప, విద్యార్థులు తదితరులున్నారు.

లింగాలఘణపురం: మండలంలోని వనపర్తిలో హరితహారంలో భాగంగా ఎస్సై వేణుగోపాల్ చెరువుకట్టపై రెండువేల ఈతమొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామస్థులు, ఎఫ్ఏ మహేందర్ తదితరులున్నారు.

'సీపీఎస్‌ను రద్దు చేయాలి'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: పదవీ విరమణ అనంతరం ఉద్యోగులకు ఆర్థికంగా అండ లేకుండా చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సంఘం సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఘన్‌పూర్‌లో ఆయన మాట్లాడుతూ సీపీఎస్ తొలగించి పాత పెన్షన్ విధానం కొనసాగించాలన్నారు. సీపీఎస్ రద్దు కోసం 8,9,10 తేదీల్లో మండల కేంద్రాల్లో, సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సతీష్, రమేశ్, సుధాకర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, సీతారాం, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలి'

జఫర్‌గడ్: ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని రఘునాథపల్లి సర్పంచ్ సుకోధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గ్రామంలో ఈజీఎస్ నుంచి మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అందరూ మరుగుదొడ్డి నిర్మించుకుని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

గీతపనివారల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్

లింగాలఘణపురం: మండలం గీతపనివారల సంఘం మండల అధ్యక్షుడిగా బైరు శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికయ్యారు. గురువారం నవాబుపేటలో జరిగిన సంఘం మహాసభకు ముఖ్యఅతిథిగా పెద్ది యాదగిరిగౌడ్ హాజరై మండల సమితిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రామస్వామిగౌడ్, ప్రధానకార్యదర్శిగా నర్సయ్య, ఉపాధ్యక్షులుగా మల్లేశ్, వీరస్వామి, కార్యదర్శిగా వంగ వెంకటేశ్వర్లుగౌడ్ ఎన్నికయ్యారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

చిలుపూర్: మండలంలోని చిన్నపెండ్యాల గ్రా మంలో అనారోగ్యంతో మృ తి చెందిన జనగాం వెంకటయ్య (72) కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య పరామర్శించారు. గురువారం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మండల అధికార ప్రతినిధి జనగామ యాదగిరి తండ్రి మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే రాజయ్య మృతదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త ఆకుల కుమార్, నరేందర్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి పాగాల సంపత్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూక్య రమేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు వంశీ, లింగారెడ్డి, సర్పంచ్ తాళ్ళపల్లి సమ్మయ్య, ఎంపీటీసీ సంపత్‌కుమార్, రైతు విభాగం మండలాధ్యక్షుడు శ్యాంకుమార్ రెడ్డి, బుగులువెంకన్న దేవాలయ డైరెక్టర్ గజ్జెల దామోదర్, పూజారి కరుణాకర్ శర్మ, ఎస్సీ సెల్ నాయకులు ఇల్లందుల సుదర్శన్, రేషన్ డీలర్ల సంఘం నాయకులు, తదితరులున్నారు.

'ఛలో శంషాబాద్'ను జయప్రదం చేయాలి'

కొడకండ్ల: 'ఛలో శంషాబాద్' సభను జయప్రదం చేయాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు నేతి కొండయ్య కోరారు. మండలకేంద్రంలో టీసీపీఈఏ సభ్యులు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని రాష్ట్ర స్థాయిలో 20న శంషాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభకు మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు తరలి రావాలని కోరారు. సమావేశంలో కొలిపాక సోమయ్య, ఎస్.అంజయ్య, వేణు, ఉమేశ్, తదితరులున్నారు.

'వామపక్షాలను దూషించడం కేసీఆర్‌కు తగదు'

చిలుపూర్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గాలతో నిత్యం పోరాడుతున్న వామపక్షాలను సీఎం కేసీఆర్ దూషించడం సరికాదని సీపీఎం మండల కార్యదర్శి ఎన్నకూస కుమార్ అన్నారు. గురువారం మండలంలోని వెంకటాద్రిపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వామపక్ష పార్టీల పొత్తుతో టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కమ్యూనిస్టు పార్టీలను సీఎం దూషించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. సమావేశంలో మండల నాయకులు రమేష్, యాకూబ్, నాగేశ్, కుమార్ తదితరులున్నారు.

టీఆర్ఎస్ మండలాధ్యక్షుడిగా నాగిరెడ్డి



పాలకుర్తి: టీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడిగా రాఘవాపురం సర్పంచ్ నల్ల నాగిరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఏ. రాంచంద్రయ్యశర్మ పర్యవేక్షణలో ఎన్నికలు జరుగగా నాగిరెడ్డిని మండలాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

ఘన్‌పూర్ పీహెచ్‌సీ వైద్యాధికారిగా కరుణాకర్



స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: స్థానిక 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ కరుణాకర్ గురువారం విధుల్లో చేరారు. హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రిలో పిల్లల వైద్యుడిగా పనిచేస్తున్న కరుణాకర్ ప్రస్తుత ఇన్‌చార్జి వైద్యాధికారి భజన్‌లాల్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ ఆసుపత్రి పరిధిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. వర్షాకాలంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా నూతన వైద్యాధికారి కరుణాకర్‌ను ఆస్పత్రి సిబ్బంది అభినందించారు. కూనూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ భజన్‌లాల్ ఆరు నెలలుగా ఘన్‌పూర్ పీహెచ్‌సీ ఇన్‌చార్జిగా పని చేశారు.

‘ఎస్సీ వర్గీకరణ బిల్లు
పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి’


దేవరుప్పులలో దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

దేవరుప్పుల: ఎస్సీ వర్గీకరణ బిల్లు వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని టీఆర్ఎస్ మండల మాజీ కార్యదర్శి జోగుసోమనర్సయ్య అన్నారు. గురువారం దేవరుప్పులలో జరుగుతున్న దీక్షలను ఆయన ప్రారంభించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ చేయటంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. వర్గీకరణ చేస్తేనే మాదిగలు, ఉప కులాలు బాగుపడతాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహా పాల్గొనగా, దీక్షల్లో కార్యకర్తలు జోగుపిచ్చయ్య, జోగు ఎల్లయ్య, ఉప్పుల రామయ్య, జోగు నర్సయ్య, ఉప్పుల సోమయ్య, బర్ల రామస్వామి, జోగు కొమ్ముపిచ్చయ్య, బండిపెల్లి సోమయ్య, బాషిపాక వానకొండయ్య కూర్చున్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలు, మాదిగ ఉపకులాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏరిపోతుల సుధాకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 15వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో కూర్చున్న వారికి ఎంఎస్‌పీ నాయకులు మడికంటి రేణుక పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. దీక్షలో వీహెచ్‌పీఎస్ నాయకులు చాట్ల రమేశ్, దేవర భిక్షపతి, శివరాత్రి కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు దేవయ్య, మల్లయ్య కూర్చున్నారు. కార్యక్రమంలో యాదగిరి, ఎల్లయ్య, శాగంగి చిన యాదయ్య పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరహార దీక్షలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొంపెల్లి అంబేద్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కల్యాణం మురళి, చరణ్, కళ్యాణం రాజు, ప్రభాకర్, భాస్కర్, ఉదయ్‌కుమార్, బాబురావు, జ్ఞాని, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం మండల కేంద్రంలో చేపట్టిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు 11 వరోజుకు చేరాయి. కార్యక్రమంలో రవీందర్, శ్రీహరి, ప్రశాంత్, ముత్తయ్య, యాకయ్య శ్రీహరి, అనిల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: ఎస్సీవర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ఎమ్మెస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జనగామ జిల్లా ఇంచార్జీ రాగళ్ల ఉపేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్ట బద్దత చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర జాప్యం చేస్తున్నాయని అన్నారు. పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టి అమోదింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నలుకపల్లి దయాకర్, గాయాల ప్రశాంత్, నరేష్, యాకూబ్, యాదగిరిస్వామి, ఉపేందర్, సోమశేఖర్, విజయ్, మహేష్ తదితరులున్నారు.

ఈత మొక్కలను పరిశీలించిన ఎంపీడీవో

జనగామ రూరల్: మండలంలోని పెద్దరామన్‌చర్లలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నాటిన మొక్కలను గురువారం ఎంపీడీవో మహ్మద్ హాషీం, సర్పంచ్ వల్లాల మల్లేశంతో కలిసి పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలకు బిల్లులు చెల్లించడంలో పోస్టాఫీస్‌లో ఆలస్యమవుతుండగా ఎస్‌బిఐకి మార్చే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు నుంచి కూలీలకు కూలీ డబ్బులు త్వరగా అందుతాయన్నారు. ఆయన వెంట టీఏలు మహేశ్, వెంకట్, ఫీల్డ్ అసిస్టెంట్లు తిరుపతి, ఎల్లయ్య పాల్గొన్నారు.


ఈత మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



కోట మరమ్మతు పనులకు శంకుస్థాపన చేస్తున్న టూరిజం చైర్మన్ పేర్వారం రాములు

రూ.3కోట్లతో పాపన్న కోటకు మరమ్మతులు

పనులను ప్రారంభించిన టూరిజం చైర్మన్ పేర్వారం రాములు

రఘునాథపల్లిరూరల్(జనగామజిల్లా): రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న కోటను రూ.3కోట్లతో సుందరీకరించనున్నారు. ఇందు కోసం టూరిజం చైర్మన్ పేర్వారం రాములు, ఆ సంస్థ ఎండీ క్రిష్టియానా చాంగ్టూ, పురావస్తు శాఖ డైరెక్టర్ విశాలక్ష్మి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కోట వద్ద మరమ్మతు పనులను ప్రారంభించారు. ఇందులో కోట చుట్టూ ఉన్న గోడను మరమ్మతు, గార్డెన్ ఏర్పాటు చేయడం, మధ్య భాగంలోని బురుజును మరమ్మతు చేసి మెట్లను పునఃరుద్ధరించడం, నిరంతరం సోలార్‌లైట్లు వెలిగే విధంగా పనులు చేపట్టనున్నట్లు పేర్వారం రాములు తెలిపారు. అంతేకాకుండా కోటలోఉన్న 300 మీటర్ల సొరంగ మార్గాన్ని దాదాపు 50మీటర్ల మేరకు పునఃరుద్ధరించనున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, టెండర్లు కూడా పూర్తయ్యాయని స్పష్టం చేశారు. అయితే మంజూరైన నిధుల్లో రూ.ఒక కోటి టూరిజం సంస్థ విడుదల చేయగా, మిగిలినరూ.2కోట్లు పురావస్తు శాఖ మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన, ఆర్డీవో వెంకటరెడ్డి, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ అంజిరెడ్డి, టీఆర్ఎస్ ఇంచార్జీ మారుజోడు రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు పోకల శివకుమార్ పాల్గొన్నారు.

వ్యక్తిని చితకబాది చికిత్స చేయిస్తున్న ఎస్సై?

గోప్యంగా ఉంచుతున్న పోలీసులు

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ ఎస్సై ఒక వివాదంలో అదుపులోకితీసుకున్న తానంచర్ల గ్రామ శివారు రెడ్యాతండాకు చెందిన భూక్య హాలును చితకబాది జిల్లా ఖమ్మంలో వైద్య పరీక్షలు చేయించి స్థానికంగానే చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. బాధితుడు హాలు సోదరుడు బాలు విలేకరులకు అందజేసిన సమాచారం మేరకు తానంచర్లలో తీజ్‌పండుగ సందర్భంగా ఒక వివాదం చోటుచేసుకుంది. ఇందులో ప్రత్యర్థి ఫిర్యాదుతో హాలును రెండు రోజుల క్రితం మరిపెడ ఎస్సై అదుపులోకి తీసుకున్నాడు. విచారణ క్రమంలో అతన్ని చితకబాదినట్లు సోదరుడు ఆరోపిస్తున్నాడు. తీవ్రంగా దెబ్బలు తిన్న హాలుకు అనారోగ్య పరిస్థితులు తలెత్తాయి. ఖంగుతిన్న ఎస్సై వెంటనే అతన్ని గోప్యంగా ఖమ్మంకు పంపించి వైద్య పరీక్షలు చేయించారు. వైద్యుల సలహా మేరకు తిరిగి మరిపెడకు తీసుకువచ్చి స్థానిక ప్రైవేట్ క్లినిక్‌లో చికిత్స చేయిస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హాలు

బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు : డీఎస్పీ

భూక్య హాలును ఒక కేసు విషయంలో మరిపెడ ఎస్సై విచారించిన విషయం వాస్తవమేనని తొర్రూరు డీఎస్పీ రాజారత్నం చెప్పారు. అయితే అతన్ని చితకబాదిన విషయంలో వాస్తవం లేదని, హాలు తను చేస్తున్న దందాలు బయటకు రాకుండా ఉండేందుకు కావాలని పోలీసులనే బ్లాక్‌మెయిల్ చేస్తూ ఎస్సై కొట్టినట్లు దుష్ప్రచారం చేస్తున్నాడని వివరణ ఇచ్చారు.

డీసీసీబీ భవన నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్

హన్మకొండ టౌన్ : హన్మకొండ నక్కలగుట్టలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆవరణలో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణానికి కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. డీసీసీబీలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై చేపట్టిన విచారణలో భాగంగా నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఆవరణలో అసంపూర్తిగా ఉన్నటువంటి భవన నిర్మాణ పనులను నల్లబెల్లి కన్‌స్ట్రక్షన్స్‌కు, లీజ్ అగ్రిమెంటును జేబీఎస్ స్టోన్ క్రషర్స్‌కు డీసీసీబీ పాలకవర్గం అప్పగించడం జరిగింది. ప్రభుత్వానికి అందిన ఫిర్యాదులో నూతన భవన నిర్మాణ అగ్రిమెంట్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టిన అధికారి సూచన మేరకు రాష్ట్ర కోఆపరేటివ్ రిజిస్ట్రార్ నిర్మాణ పనులు నిలిపివేయడం జరిగింది. దీనిని సవాల్ చేస్తూ నల్లబెల్లి కన్‌స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కోర్టు కాంట్రాక్టర్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు తెలిసింది. ఈ విషయమై డీసీసీబీ ఇంచార్జీ సీఈవోను వివరణ కోరగా తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. లీవ్‌లో ఉన్నటువంటి సీఈవోను వివరణ కోరగా తనకు తెలియదని సమాధానం చెప్పడం విశేషం.

భూ ఆక్రమణ కేసులో ఐదుగురిపై కేసు

జనగామ, ఆంధ్రజ్యోతి : ఓ మాజీ సైనికుద్యోగికి చెందిన భూమి ఆక్రమణ, నష్టపరిహారంస్వాహా విషయంలో ఆయన భార్య కోర్టులో దాఖలు చేసిన ప్రైవేట్ కేసుతో కోర్టు ఆదేశాల మేరకు జనగామపోలీసులు మాజీ కౌన్సిలర్ పులి స్వామి, జనగామ ఆర్డీవో ఎ.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ చెన్నయ్య, వీఆర్వో, మరో మహిళపై గురువారం వివిధసెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. భూఆక్రమణ, పరిహారం స్వాహా విషయమైఆర్డీవోతో పాటు పులి స్వామి, మరో ముగ్గురిపై కేసు నమోదు చేయాలని జనగామ కోర్టు ఏసీపీని ఆదేశించినట్లుగా 'ఆంధ్రజ్యోతి' మినీలో గత జూలై 20న వార్త ప్రచురితమైన విషయం విదితమే.

దీనిని జీర్ణించుకోలేని మాజీ కౌన్సిలర్ పులి స్వామి జనగామ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై జూలై 22న దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసంతో పాటు టౌన్ విలేకరి పాషాపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. బాధితుడు పాషా ఫిర్యాదు మేరకు పోలీసులు పులి స్వామిని వివిధ సెక్షన్ల కింద అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అలాగే భూ ఆక్రమణకు సంబంధించి కూడా కోర్టు ఆదేశాలు అమలు కాగా, పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

నిందితుల్లో మాజీ కౌన్సిలర్, ఆర్డీవో, తహసీల్దార్, వీఆర్వో

ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'

సీఐ ముస్కె శ్రీనివాస్ వివరాల ప్రకారం... జనగామ పట్టణంలోని ధర్మకంచ ప్రాంతానికి చెందిన గడ్డం నర్సింహ అనే మాజీ సైనిక ఉద్యోగికి ప్రభుత్వం మండలంలోని యశ్వంతాపురం వద్ద జాతీయ రహదారి పక్కన సర్వే నంబర్లు 82/1, 82/2లో 2.30 ఎకరాల భూమిని కేటాయించింది.2001లో తన భూమిని పులి స్వామి, పులి విజయలక్ష్మి అనే వ్యక్తులు ఆక్రమించారంటూ గడ్డం నర్సింహ కోర్టులో కేసు దాఖలు చేశారు. హైకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేయడంతో ఆ భూమి కోర్టు ఆధీనంలో ఉంది. 2008లో నర్సింహ మరోసారి వేసిన పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈక్రమంలో నర్సింహ అనారోగ్యంతో మృతి చెందాడు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నర్సింహకు ప్రభుత్వం కేటాయించిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. తనకు రావాల్సిన నష్టపరిహారాన్ని కోర్టులో కేసు నడుస్తున్నందున కోర్టుకు జమ చేయాలంటూ నర్సింహ భార్య గడ్డం కవిత కోర్టులో పిటిషన్ వేశారు. అట్టి పరిహారాన్ని పులి స్వామి, పులి విజయలక్ష్మి, ఆర్డీవో వెంకటరెడ్డి, అప్పటి తహసీల్దార్ చెన్నయ్య, వీఆర్వో నర్సమ్మ కుట్రపన్ని తప్పుడు ధృవీకరణ పత్రాలతో పులి స్వామి పరిహారం మొత్తాన్ని కాజేశాడని, అధికారులు అతనికి సహకరించారంటూ కవిత కోర్టులో ప్రైవేట్ కేసు దాఖలు చేసింది.

కోర్టు ఆదేశాలతో ఐదుగురిపై కేసు..

గడ్డం కవిత కోర్టులో దాఖలు చేసిన ప్రైవేట్ పిటిషన్‌ను విచారించిన కోర్టు మాజీ కౌన్సిలర్ పులి స్వామి, పులి విజయలక్ష్మి, ఆర్డీవో వెంకటరెడ్డి, తహసీల్దార్ చెన్నయ్య, వీఆర్వో నర్సమ్మపై కేసు నమోదు చేయాలని ఆదేశించిందని సీఐ ముస్కె శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు విచారణ జరిపి గురువారం పై ఐదుగురు వ్యక్తులపై క్రైం నంబర్ 305/2017 ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. అపరాధిత కుట్ర, ఫోర్జరీ, చీటింగ్, ఇతరుల ఆస్తిని దాయడం, నమ్మకద్రోహం, ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి నమ్మకద్రోహం చేయడం లాంటి 120బి, 467, 420, 424, 405, 406, 409 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని సీఐ ముస్కె శ్రీనివాస్ తెలిపారు.

ఉమ్మడి జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపికలు ప్రారంభం

వరంగల్ అర్బన్ స్పోర్ట్స్ : హన్మకొండలోని జేఎన్ స్టేడియంలో జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సబ్‌జూనియర్స్ సాఫ్ట్‌బాల్ బాలబాలికల ఎంపిక పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా వరంగల్ అర్బన్ జిల్లా డీవైఎస్‌వో ధనలక్ష్మి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిషత్ ఉంటుందన్నారు. జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి టి.రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 180 మంది బాలురు, 110 మంది బాలికలు పాల్గొన్నట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు వర్ధన్నపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సాంబశివరావు, కార్పొరేటర్ డిన్నా, ఎన్.రవీందర్, పీఈటీలు, కోచ్‌లు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీవైఎస్‌వో ధనలక్ష్మి

వరంగల్ రైల్వేస్టేషన్‌లో బేస్ కిచెన్‌కు స్థల పరిశీలన

గిర్మాజీపేట(వరంగల్) : భారతీయ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ)వరంగల్ రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేస్తున్న బేస్ కిచెన్(రైల్వే ప్రయాణికుల ఆహార వంటశాల)కు రైల్వే ఉన్నతాధికారుల బృందం గురువారం స్థల పరిశీలన చేసింది. దక్షిణమధ్య రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సుమిత్‌శర్మ, సీనియర్ డివిజనల్ ఇంజనీయర్ మనోహర్‌రెడ్డి, ఐఆర్‌సీటీసీ జాయింట్‌జనరల్ మేనేజర్ వర్మలు వరంగల్ రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. ముందుగా పార్సెల్ కార్యాలయం పక్కనున్న ఖాళీ స్థలాన్ని చూశారు. ప్రస్తుతం డంపింగ్ యార్డుగా వినియోగిస్తోన్న ఈ స్థలం పక్కనే మురికికాలువ ఉండటంపై సీనియర్ డీసీఎం సుమిత్‌శర్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. బేస్ కిచెన్ నిర్మాణం ఇక్కడ ఏమాత్రం అనుకూలంగా ఉండదనే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అనంతరం అధికారుల బృందం ఎస్కలేటర్ ద్వారా నాలుగో ప్లాట్‌ఫారంకు చేరుకుని శివనగర్ వైపు కారు పార్కింగ్ కోసం అభివృద్ధి చేసి ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలాన్ని చూశారు. దీనిపై కొంత సానుకూలంగా ఉన్న ఉన్నతాధికారులు అప్పటికప్పుడు ఇంజనీరింగ్ సిబ్బందితో కొలతలు వేశారు.

అక్కడే మరోవైపు ఉన్న ద్విచక్ర వాహనాల పార్కింగ్ వెనుక ఖాళీ స్థలాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ స్థలం బేస్ కిచెన్‌కు అనుకూలంగా ఉంటుందని అధికారులంతా ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. ఐఆర్‌సీటీసీ నిబంధనల మేరకు వంటశాల(బేస్ కిచెన్)కు అవసరమైన 300 చదరపు గజాల స్థలం అనుకూలంగా ఉంటుందని అధికారులు ప్రాథమికంగా ఆమోదం తెలిపినట్లు సమాచారం. దీంతో సీనియర్ డీసీఎం సుమిత్‌శర్మ ఈ స్థలాన్ని సత్వరం అభివృద్ధి చేయాలని సీనియర్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. ఈ స్థలాన్నే బేస్‌కిచెన్ కోసం ఖరారు చేసినప్పటికీ సికింద్రాబాద్‌లో మరోసారి ఉన్నత స్థాయిలో చర్చించి ఖరారు చేయనున్నారని తెలిసింది. వరంగల్ రైల్వేస్టేషన్ మీదుగా నిత్యం 90 ప్రయాణికుల రైళ్లు, 40వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని స్టేషన్ మేనేజర్ జి.వెంకటేశ్వర్లు సీనియర్ డీసీఎంకు వివరించారు. చెన్నై, కేరళ, భువనేశ్వర్-న్యూఢిల్లీ మార్గంలో వరంగల్ రైల్వేస్టేషన్ కీలకమైనదని చెప్పారు. సుమారు 2 గంటలకు పైగా సాగిన రైల్వే ఉన్నతాధికారుల బృందం సందర్శనలో కాజీపేట ఇంజనీయర్ అనిల్, ముఖ్య కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ బి.రాజ్‌గోపాల్, ముఖ్య టికెట్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు, స్థానిక సెక్షన్ ఇంజనీయర్ భాస్కర్, ఆరోగ్య అధికారి బీఆర్ మీనా, ఆర్‌పీఎఫ్ సీఐ యు.నర్సింహ పాల్గొన్నారు. కాగా, హెల్త్ ఇన్‌స్పెక్టర్ మీనాకు ముఖ్య ఇంజనీయర్ చివాట్లు పెట్టినట్లు తెలిసింది.



శివనగర్ వైపు స్థలాన్ని పరిశీలిస్తున్న రైల్వే ఉన్నతాధికారులు

ఎన్పీడీసీఎల్ ఐపీసీ అకౌంట్ ఆఫీసర్‌గా రాజేందర్

రెవెన్యూ కాలనీ(హన్మకొండ) : ఎన్పీడీసీఎల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ సెల్(ఐపీసీ వింగ్) అకౌంట్ ఆఫీసర్‌గా నీలారపు రాజేందర్‌ను నియమిస్తూ ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజేందర్ ఎన్పీడీసీఎల్ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం సెక్రెటరీగా పనిచేస్తున్నారు. పదోన్నతి పొందిన రాజేందర్‌కు పలువురు ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ఫైనాన్స్ తిరుపతిరెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు ఎన్.సుబ్రమణ్యేశ్వర్‌రావు, మధు, మల్లయ్య, జి.జితేందర్, శ్రీరాంనాయక్, రవీందర్, భాస్కర్, వేణుబాబు పాల్గొన్నారు.

రాష్ట్రపతిని కలిసిన రూరల్ జిల్లా బీజేపీ నాయకులు


రాష్ట్రపతిని కలిసిన అశోక్‌రెడ్డి, జంగారెడ్డి

సంగెం(వరంగల్‌రూరల్ జిల్లా): భారత దేశ నూతన రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీరాంనాథ్ కోవింద్‌ను బీజేపీ నాయకులు గురువారం ఢిల్లీలో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వివాదరహిత వ్యక్తిగా ఇంతకాలం దేశంలోని పలు ప్రాంతాల్లో పేరు తెచ్చుకున్న కోవింద్‌ను రాష్ట్రపతిగా ప్రజలు గుర్తించారని తెలిపారు. దేశానికి ఆయన సేవలు అవసరమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆమోదించారన్నారు. అనంతరం కోవింద్‌ను నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

రాష్ట్రపతి కోవింద్‌ను కలిసిన వారిలో బీజేపీ వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీ చందుపట్ల జంగారెడ్డి తదితరులు ఉన్నారు.

కమ్యూనిస్టుల త్యాగాలు కేసీఆర్‌కేమి తెలుసు

అధికార దర్పంతో సీఎం వ్యాఖ్యలు

సీపీఎం రాష్ట్ర నేత పోతినేని సుదర్శన్


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సుదర్శన్

మహబూబాబాద్‌టౌన్: తెలంగాణ సెంటిమెంట్‌తో ముఖ్యమంత్రి పీఠమెక్కిన కేసీఆర్ అధికార దర్పంతో కమ్యూనిస్టులపై విమర్శలు చేస్తున్నారని సీపీఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ అన్నారు. పేదల పక్షాన నిలిచే కమ్యూనిస్టులపై విమర్శలు చేస్తే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని చెప్పారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఎం తీరుపై ఆయన మండిపడ్డారు. కమ్యూనిస్టుల త్యాగాలు, చరిత్ర కేసీఆర్‌కు ఏమి తెలుసని అన్నారు.

సెంటిమెంట్‌ను అడ్డంపెట్టుకొని అధికారంలోకి వచ్చిన ఆయన నాటి స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండిపోరాడుతున్న సీపీఎంతో సహా కమ్యూనిస్టులను విమర్శించే నైతికహక్కు కేసీఆర్‌కు లేదన్నారు. 1969 నుంచి అన్ని వర్గాల ప్రజలు కొట్లాడితే తెలంగాణ వచ్చిందే తప్ప ఒక్క కేసీఆర్‌తో రాలేదనే అంశాన్ని గుర్తెరుగాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే నిజాం నిరంకుశత్వాన్ని మైమరిపించేలా పాలన సాగిస్తున్నారంటే ప్రజాస్వామ్యం పట్ల ఏ మాత్రం గౌరవం ఉందో అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నించే ప్రతిపక్షాలకు సమాధానం చెప్పాలే తప్ప ఆగ్రహంతో ఊగుతూ దిగజారి మాట్లాడటం సరికాదని అన్నారు.

రుద్దుతున్న ఫాంహౌజ్ నిర్ణయాలు..

ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఫాంహౌజ్‌లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేస్తూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని పోతినేని సుదర్శన్ విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం పాలన సాగిస్తే కోర్టులు ఎందుకు జోక్యం చేసుకుంటాయని అన్నారు.సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామంలో ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా దళితులను పరామర్శించడానికి వెళ్లడానికి సిద్ధమైన ప్రధాన ప్రతిపక్ష నేత మీరాకుమారిని కూడా అడ్డుకోవడం సరికాదన్నారు. తాను చేసేదే సరైందని.. ఇతరులుచేసేది నిరుపేదల గూడు కోసం నిర్మించే డబుల్ బెడ్‌రూంలకు నిధులు లేవు..కానీ, సీఎం కేసీఆర్ రూ.350కోట్లు వెచ్చించి ప్రగతిభవన్ నిర్మించుకున్నారని సుదర్శన్ విమర్శించారు. ఉద్యమాలకు కేసీఆర్ తలొగ్గి అంగన్‌వాడీ, ఆశావర్కర్ల వేతనాలుపెంచి సొంతగా పెంచినట్లు డబ్బా కొట్టుకుంటున్నారని తెలిపారు. కమ్యూనిస్టులపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, నాయకులు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, సమ్మెట రాజమౌళి, అల్వాల వీరయ్య పాల్గొన్నారు.

జడ్పీలో సూపరింటెండెంట్‌కు డిప్యూటేషన్

నేడో రేపో ఫైల్‌కు ఆమోద ముద్ర

హన్మకొండ టౌన్ : జిల్లా పరిషత్‌లో నిబంధనలు విస్మరించడం అధికారులకు అలవాటుగా మారింది. పాలనా వ్యవహారాల్లోనే కాదు ఉద్యోగుల పోస్టింగ్‌లు, పదోన్నతులవిషయంలోనూ నిబంధనలకు నీళ్ల వదులుతున్నారనే విమర్శలున్నాయి. ఉద్యోగులకు విచ్చలవిడిగా డిప్యూటేషన్‌లు ఇస్తున్నారని ప్రభుత్వానికి అందిన ఫిర్యాదులు అందాయి. దీంతో డిప్యూటేషన్‌లను రద్దుచేసి విజిలెన్స్ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. విచారణ సాగుతున్న క్రమంలో జిల్లా పరిషత్‌లో ప్లానింగ్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణమూర్తికి పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి డిప్యూటేషన్ ఇచ్చేందుకు రంగం సిద్ధమైనట్లు తెలిసింది. దీనికి సంబంధించిన ఫైల్ అధికారుల నుంచి చైర్‌పర్సన్ ఆమోదం కోసం క్యాంపు కార్యాలయానికి చేరినట్లు సమాచారం. సిబ్బంది కొరత ఉందని కృష్ణమూర్తిని పంపించాలని కమిషనర్ కార్యాలయం నుంచి లేఖ వచ్చినట్లు తెలిసింది. శుక్రవారం లోగా ఫైల్‌పై ఆమోద ముద్ర పడే అవకాశం ఉన్నట్లు తెలిసింది. జడ్పీ ఉద్యోగులకు చెందిన కీలక సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న కృష్ణమూర్తి డిప్యూటేషన్‌పై వెళ్లేలా కొంతమంది ఒత్తిడి తెచ్చినట్లు ప్రచారం సాగుతోంది. ఈ విషయమై సీఈవో విజయగోపాల్‌ను వివరణ కోరగా కమిషనర్ నుంచి అందిన లేఖ మేరకు కృష్ణమూర్తికి డిప్యూటేషన్ ఇచ్చేందుకు సిద్ధమైంది వాస్తవమేనని పేర్కొన్నారు. ప్రస్తుతం డిప్యూటేషన్‌పై జిల్లా పరిషత్ పరిధిలో 14 మంది ఎంపీడీవోలు, ఇద్దరు సూపరింటెండెంట్లు, ముగ్గురు సీనియర్ అసిస్టెంట్లు, ఆరుగురు జూనియర్‌అసిస్టెంట్లు నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్నారు.

ఎంప్లాయిమెంట్ కార్డుల పునరుద్ధరణకు అవకాశం

వరంగల్ అర్బన్ జిల్లా ఉపాధి అధికారి వెంకటపతి

కాకతీయ కాలనీ(హన్మకొండ) : గడువు తీరిపోయిన ఎంప్లాయిమెంట్ కార్డుల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ఉపాధి శాఖ అవకాశం కల్పించిందని వరంగల్ అర్బన్ జిల్లా ఉపాధి అధికారి వి.వెంకటపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2000 జనవరి 1వ తేదీ నాటికి గడువు ముగిసిన కార్డుదారులు రెన్యూవల్ చేసుకోవచ్చని అన్నారు. కార్డులను పునరుద్ధరించుకునేందుకు ఈ సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ వరకు అవకాశం ఉందని చెప్పారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇదివరకు ఎక్కడైతే రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారో అదే కార్యాలయంలో రెన్యూవల్ చేసుకోవాలని ఉపాధి అధికారి వి.వెంకటపతి సూచించారు.

వరలక్ష్మి నమోస్తుతే.!

నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు

ఇళ్లల్లోనూ వ్రతాలు.. ప్రత్యేక పూజలు, వాయినాలు



వరంగల్ కల్చరల్/ వరంగల్ రూరల్ కల్చరల్ : పవిత్ర శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే రెండవ శుక్రవారాన్ని వరలక్ష్మి శుక్రవారంగా మహిళా లోకం ఆచరించుకుంటూ వరలక్ష్మి వ్రతాలను చేసుకోవడం సంప్రదాయంగా వస్తోంది. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం అమ్మవారి ఆలయాల్లో పెద్ద ఎత్తున సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. మహిళలు తమ ఇండ్ల వద్ద కూడా ఈ వ్రతాలను ఆచరించుకుంటారు. నగరంలోని ప్రసిద్ధ భద్రకాళి ఆలయంతో పాటు ఎంజీఎం సమీపంలోని రాజరాజేశ్వరి ఆలయం, హన్మకొండ లష్కర్ బజార్, హంటర్‌రోడ్‌లోని సంతోషిమాత ఆలయం, ములుగు రోడ్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో వరలక్ష్మి వ్రతాలు జరుగనున్నాయి. మహాలక్ష్మీదేవిని వరలక్ష్మిగా, వైభవ లక్ష్మిగా, సంతోషి మాతగా, కన్యకా పరమేశ్వరిగా భక్తులు కొలుస్తూ శుక్రవారం వేళ భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలను జరుపుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా ధనకనక, వస్తు, వాహనాది, సమృద్ధులకు మూలం అమ్మవారే అన్న విశ్వాసంతో పాటు ఇంటిల్లిపాది సుఖ సౌకల్యాలతో వర్ధిల్లేందుకు లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ పూజలను నిర్వహించుకుంటారు.

వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించే వేళ ఉదయాన్నే లేచి మహిళలు తలస్నానం చేసి ఇంటిని శుభ్రం చేసుకుంటారు. ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకుంటారు. ఈ మండపంపైన బియ్యపు పిండితో ముగ్గువేసి కలశం ఏర్పాటు చేసుకుంటారు. అమ్మవారి ఫోటోను అలంకరించుకొని పూజా సామాగ్రి అంతా సిద్ధం చేసుకొని భక్తి శ్రద్ధలతో వ్రతాలు చేసుకుంటారు. సాయంత్రం వేళ ముత్తైదులను పిలిచి పేరంటాలు, వాయినాలిచ్చుకోవడం ఈ వరలక్ష్మి వ్రతం ప్రత్యేకత. ప్రతి మహిళ ఈ పర్వదిన వేళ సందడిగా గడపనుంది. వరంగల్ నగరంలోని ప్రధాన చౌరస్తాలతోపాటు ఇతర ముఖ్య కూడళ్లలో పూలు, పండ్లు, పూజా సామాగ్రి కొనుగోలు చేసుకునేందుకు తరలివచ్చిన మహిళలతో నగరమంతా శ్రావణ శోభతో కిటకిటలాడింది.

పూలు, పండ్లకు భలే గిరాకీ..

శ్రీవరలక్ష్మి వ్రతంకు ప్రధానంగా కావలసిన పూలు, పండ్లు, తమలపాకులు ఇవి ఒక్కసారిగా ధరలు పెరిగిపోయాయి. కిలో చామంతి మల్లెపూలు రూ.500 కాగా, కనకాంబరాల పూలు కిలోకు రూ.వేయి ధర పలుకుతుంది. గులాబీ పూలు కిలో రూ.300 వరకు, పండ్ల ధరలు కూడా బాగా పెంచి విక్రయిస్తున్నారు. పండుగ వ్రతం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేస్తున్నారు.

పాలకుర్తి సోమన్న ప్రసాదంలో బల్లి

విచారణ జరిపి కాంట్రాక్టర్‌ను తొలగించిన ఆలయ ఈవో


బల్లి పడిన పులిహోర ప్యాకెట్ ఇదే

పాలకుర్తి(జనగామ జిల్లా) : నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో తయారు చేసిన ప్రసాదం(పులిహోర) ప్యాకెట్‌లో బల్లి అవశేషాలు ఉన్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. మండలంలోని విస్నూరు గ్రామానికి చెందిన నేతి వెంకటరమణ సతీమణి శ్యామల, కూతురు వర్షికతో కలిసి శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. గుట్టపై మండపం ఆవరణలో ప్రసాదం(పులిహోర) విక్రయిస్తుండగా వెంకటరమణ మూడు ప్యాకెట్లు కొనుగోలు చేశారు. ఒక ప్యాకెట్‌లోని ప్రసాదాన్ని కూతురు వర్షికకు తినిపిస్తుండగా బల్లి అవశేషాలు ఉన్నట్లు గమనించారు. దీంతో ఆందోళన వ్యక్తంచేసిన వెంకటరమణ తండ్రి మధూకర్‌కు విషయం తెలియజేయడంతో గుట్ట వద్దకు వచ్చి వర్షికను స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు.

ఈ విషయంపై ఈవో సదానందంను వివరణ కోరగా ఆలయంలో తయారు చేసిన లడ్డూ, ప్రసాదంలో బల్లి మృతి చెంది ఉందని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. దీనిపై విచారణ జరిపి కాంట్రాక్టర్‌ను తొలగించినట్లు చెప్పారు. అలాగే ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు ఆలయానికి చేరుకొని భక్తులను విచారించారు. బల్లి పడిన పులిహోర ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

రాబోయే తరాలకు ప్రాణ వాయువు అందించాలి

సామాజిక బాధ్యతతో మొక్కలు నాటాలి ● హరితహారంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్


హరితహారం ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

రఘునాథపల్లి: సామాజిక బాధ్యతతో రాబోయే తరాలకు ప్రాణవాయువు అందించడానికి ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యతను చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని ట్రాన్స్‌కో సబ్ స్టేషన్ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాజయ్య, కలెక్టర్ శ్రీదేవసేన గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ తెలంగాణ లిమిటెడ్ ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమానికి జనగామ డీఈ రాంబాబు అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే రాజయ్య, కలెక్టర్ శ్రీదేవసేన హాజరై మాట్లాడారు. అన్ని వర్గాలకు హరితహారం కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని, జిల్లాలోని కొన్ని మండలాలలో భూగర్భ జలాలు అడుగంటుతుండటంతో జిల్లాలో 84 లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించామని ఇప్పటికే 45 లక్షల మొక్కలు నాటామని అలాగే కోటి 50 లక్షల సీడ్ బాల్స్‌ను గుట్టలలో వెదజల్లామన్నారు. ప్రతి గ్రామంలో 50 మంది సభ్యులతో హరితసేనను ఏర్పాటు చేసి ప్రతి సోమవారం మొక్కలకు నీరు పోసే కార్యక్రమం చేపట్టేందుకు కృషి చేస్తున్నామని, జిల్లాను హరితవనంగా చేయడానికి అందరూ సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి. అంతకముందు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా హరితహారం పుస్తకం, కంకణాలను ఆవిష్కరించారు. హరితహారంపై విద్యార్థులకు ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వరంగల్ జోన్ సీఈ సంపత్ కుమార్, జనగామ ఎస్ఈ మల్లిఖార్జున్, ఏఈలు కనకయ్య, సురేష్, రవికుమార్, తారాచంద్, శంకరయ్య, జెడ్పీటీసీ బానోతు శారద, ఎంపీపీ దాసరి అనిత, వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య, ఐఎన్‌టీయూస్ జిల్లా అధ్యక్షుడు నీలం ఐలేష్, నరేందర్‌రెడ్డి, మారజోడు రాంబాబు, పోకల శివకుమార్ పాల్గొన్నారు.

మొక్కలను ప్రాణంగా పెంచాలి..

లింగాల ఘణపురం: మొక్కలను విద్యార్థులు ప్రాణంగా పెంచాలని జనగామ కలెక్టర్ శ్రీదేవసేన సూచించారు. గురువారం లింగాల ఘణపురం మండలం మాణిక్యాపురం గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ యూపీఎస్‌లో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటే ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని అప్పుడే ప్రస్తుతం ఎడారిలా ఉన్న జనగామ జిల్లా పచ్చదనంతో వికసిస్తుందని సూచించారు. ప్రతీ విద్యార్థి తన వంతుగా మొక్కను నాటి ప్రాణపదంగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ్‌భాస్కర్ పాఠశాల హెచ్ఎం రాజు ఉపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, శోభారాణి తదితరులు ఉన్నారు.


చుక్క సత్తయ్యను పరామర్శిస్తున్న కలెక్టర్

చుక్క సత్తయ్యను పరామర్శించిన కలెక్టర్

లింగాల ఘణపురం: ప్రముఖ ఒగ్గుకథ కళాకారుడు చుక్క సత్తయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన సత్తయ్య స్వగ్రామం లింగాల ఘణపురం మండలం మాణిక్యాపురం గ్రామాన్ని సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా చుక్క సత్తయ్య బాగోగులను అడిగి తెల్సుకున్న కలెక్టర్ ఆయన ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఆరోగ్యపరంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని సూచించారు. ఆమె వెంట స్థానిక సర్పంచ్ విజయ్‌భాస్కర్ కళాకారుడు చుక్క రవి ఉన్నారు.

మొక్కల పెంపకం దైవకార్యం

● అల్లాహ్ కరుణతో హరితవనం కావాలి ● ఏసీపీ పద్మనాభరెడ్డి


మొక్కలు నాటుతున్న ఏసీపీ తదితరులు

జనగామ టౌన్: పర్యావరణం పరిరక్షణ ధ్యేయంగా మొక్కల పెంపకం దైవకార్యంగా భావించి ప్రతీ ఒక్కరు బాధ్యతగా మొక్కల పెంపకం చేపట్టాలని అల్లాహ్ కరుణతో అడవి లేని జనగామ హరితవనంగా మారాలని జనగామ ఏసీపీ పద్మనాభరెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని కొత్త ఈద్గా మైదానంలో గురువారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ యూత్, ముస్లీం ఫోరం పెద్దలతో కలిసి హరితహారం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్బంగా ఏసీపీ పద్మనాభరెడ్డి, సీఐ మునికె శ్రీనివాస్, ఎస్సై సంతోషం రవీందర్ ముస్లీంలతో కలిసి ఈద్గా ప్రాంగణంలో 5 వేల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే జనగామ ప్రాంతంలో హరితహారంలో ముస్లీంలు ముందంజలో ఉండటం అభినందనీయమన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జనగామ సబ్ డివిజన్‌లో ఇప్పటివరకు 2.18 లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు.

హరితహారంలో ముందంజపై

పోలీసులకు సన్మానం

హరితహారంలో జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల కన్న ముందంజలో ఉన్న పోలీసులు అధికారులకు ముస్లీం ఫోరం, జమేతుష్ షబాబ్ కమిటీల ఆధ్వర్యంలో ఈద్గా మైదానంలో ఘనంగా సన్మానించి మొక్కలతో మెమొంటోలు అందించారు.

కార్యక్రమంలో జమేతుష్ షబాబ్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్డీ.ఎక్బాల్, ఎమ్డీ. అన్వర్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ ఎమ్డీ. జమల్ షరీఫ్, ఫ్లోర్ లీడర్ ఎమ్డీ. అన్వర్, కౌన్సిలర్ ఎజాజ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గులం సంధాని, నాయకులు రహమాన్, ఎమ్డీ. అజీమ్, అజారుద్దీన్, ఎజాజ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాలలో జరిగిన హరితహారంలో డీడబ్ల్యూవో పద్మజ రమణ పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో మంతెన మణి, అరుణ్, నరేష్, జయసూర్య, బండ హరీష్, సందీప్ పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్

జనగామ కల్చరల్: జిల్లా కేంద్రంలోని ఏబీవీ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ చాటిన కె. కావ్యను జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన అభినందించారు. గురువారం హరితహారం కార్యక్రమంలో భాగంగా కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ శ్రీదేవసేన 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించిన జి.కావ్యను అభినందించి లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత స్థాయికి చేరాలని దీవించారు.

పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడం అదృష్టం

- అమెరికాలో ఉన్న భారతీయులకు ఉచిత వైద్యం
- సీహెచ్‌వైఎమ్‌టీ అధ్యక్షుడు రాజ నరేందర్ రెడ్డి


కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజ నరేందర్ రెడ్డి

జనగామ ఎడ్యుకేషన్: పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు అవకాశం రావడం అదృష్టమని ఊపిరున్నంత వరకు జనగామ ప్రాంతానికి సహాయం చేస్తానని చొల్లేటి యశోధారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ రాజ నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమ్జద్ ఆలీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉత్తమ విద్యార్థుల ప్రోత్సహాక కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. ఇదే పాఠశాలలో విద్యనభ్యసించి ఇక్కడి ప్రజలకు సహాయం చేయడం దేవుడిచ్చిన వరమన్నారు. ఇక్కడి ప్రాంతంలో చదువుకుని మంచి స్థానంలో ఉండడం ముఖ్యం కాదు మనం పుట్టిన గడ్డతో ఎంత రుణం తీర్చుకుంటామనేది కావాలన్నారు. పాఠశాల స్థాయిలో ఇక్కడ చదువు ఎంతగానో ఉపయోగపడిందని అదే దారి చూపిందన్నారు. అనంతరం జేఏసీ జిల్లా చైర్మన్ దశమంతరెడ్డి మాట్లాడుతూ రాజ నరేందర్ రెడ్డి సేవలు ఇక్కడి ప్రాంత ప్రజలకు అవసరమన్నారు. గతంలో 2009 సంవత్సరం నుంచి పాఠశాలకు సేవలందించడం సంతోషకరమన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమ్జద్ ఆలీ మాట్లాడుతూ పాఠశాలలో ఉత్తమ విద్యార్థులకు 2009 నుంచి పదవతరగతిలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు నగదును అందజేస్తున్నాడని, 2014 నుంచి ఇంగ్లీష్, తెలుగు మీడియంకు చెందిన ఆరుగురు ఉత్తమ విద్యార్థులకు రూ. 30 వేలను అందిస్తున్నాడని తెలిపారు. 2015 సంవత్సరంలో విద్యార్థులకు సులువుగా బోధించేందుకు ప్రొజెక్టర్‌ను బహూకరించారని, ప్రస్తుతం పాఠశాలకు ల్యాప్‌టాప్ అందించారన్నారు. పాఠశాలలో చదువుతూ ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు తో పాటు మెమోంటోలను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ కరుణా రాజనరేందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మి నారాయణ, హరిచంద్రగుప్త, పన్నీరు రాధిక, ఉపాధ్యాయులు వేమల్ల నర్సింహారెడ్డి, కృష్ణమూర్తి, కనకయ్య, కృష్ణారెడ్డి, ఏ. నర్సింహ్మరెడ్డి, భాను ప్రకాశ్, అశోక్ సిద్దిరాములు, పారిజాతపుష్పం, సుమలత పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ఐఎన్‌టీయూసీ లక్ష్యం

సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం ఐలేష్

రఘునాథపల్లి: విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయడమే ఐఎన్‌టీయూసీ లక్ష్యమని ఐఎన్‌టీయూసీ జనగామ జిల్లా అధ్యక్షుడు నీలం ఐలేష్ అన్నారు. మండల కేంద్రంలోని ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ ఎదుట ఐఎన్‌టీయూసీ జెండాను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ శాఖలో తాత్కాలికంగా పనిచేస్తున్న 20 వేల మంది కార్మికులను పర్మినెంట్ చేసిన ఘనత ఐఎన్‌టీయూసీకే దక్కుతుందన్నారు. ఉద్యోగులను పర్మినెంట్ చేయడం కొన్ని సంఘాలు ఐఎన్‌టీయూసీపై నిందలు వేయడం సరికాదన్నారు. సెప్టెంబర్ 8న జరిగే విద్యుత్ సంఘాల ఎన్నికలలో ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉమ్మడి జిల్లాలో ఐఎన్‌టీయూసీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి సీహెచ్. నరేందర్‌రెడ్డి, వీరాంజనేయులు, బాలు నాయక్, రాజేందర్, సాంబయ్య, రవీందర్‌రెడ్డి, శ్రీధర్, నలోత్తంరెడ్డి, లాలు, శ్రీమాల, హైమావతి, యశోద పాల్గొన్నారు.


రఘునాథపల్లిలో ఐఎన్‌టీయూసీ జెండాను ఆవిష్కరిస్తున్న ఐలేష్

ఎవుసానికి భద్రత

- అన్నదాతలకు అండగా నిలుస్తున్న ఆహార భద్రతా పథకం
- భూసారాన్ని పరిరక్షిస్తూ, సుస్థిర దిగుబడుల సాధనకు చేయూత
- అధునాతన వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కార్యక్రమాలు
- పప్పుదినుసులు, చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం

వరంగల్ అర్బన్ అగ్రికల్చర్

పంటల సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉండి దిగుబడి తక్కువగా వచ్చే ప్రాంతాల్లో, భూసారాన్ని కాపాడుకుంటూ సుస్థిర దిగుబడిని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా పథకాన్ని పథకాన్ని ప్రవేశపెట్టింది. ముఖ్యంగా దేశంలో ఉత్పత్తి అయ్యే పప్పు దినుసులు ప్రజలకు సరిపోక విదేశాలనుంచి దిగుబడి చేసుకుంటున్నారు. ఈ తరుణంలో 2007 సంవత్సరంలో పప్పుదినుసుల ఉత్పత్తిని పెంచడానికి జాతీయ ఆహార భద్రతా పథకాన్ని రూపకల్పన చేశారు. ఈ పథకంలో గతంలో పప్పుదినుసుల మాత్రమే ఉండేవి. కాలక్రమంలో 2014 నుంచి చిరుధాన్యాలైన జొన్న, మొక్కజొన్న, రాగులను చేర్చారు. ఆ తర్వాత పత్తి పంటను పథకంలో చేర్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పథకం అమలుతీరుపై వివరాలివీ..





రైతులకు అందిస్తున్న సూచనలివీ..

- వరి పంట సాగుకు ముందు పెసరను సాగు చేసుకోవచ్చని రైతులకు తెలియజేస్తున్నారు.
- యాసంగిలో వరి సాగుకు నీరు అంతగా అందుబాటులో లేని ప్రాంతాల్లో మొక్క జొన్న సాగును చేపట్టాలని అధికారులు రైతులకు సలహాలు ఇస్తున్నారు.
- పంట మార్పిడి ద్వారా భూసారం క్షీణించకుండా ఉంటుందని రైతులకు సూచిస్తున్నారు.
- కమతాల్లో భూసార పరీక్షలు జరిపించి, అధిక దిగుబడినిచ్చే విత్తనాలను సబ్సిడీపై అందజేస్తున్నారు. కొత్త వంగడాలను ఎంపిక చేసుకొని వరి విత్తనాలను సూడోమోనాస్ అనే జీవ శిలీంధ్ర నాశనితో, ఇతర విత్తనాలను ట్రైకోడెర్మా విరిడి అనే శిలీంధ్ర నాశనితో విత్తన శుద్ధి చేయాలని రైతులకు సూచిస్తున్నారు.
- ఒకవేళ రైతులు విత్తన శుద్ధి చేయలేకపోతే వరి పైరుపై సూడోమోనాస్‌ను లీటరు నీటిలో 10 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని అవగాహన కల్పిస్తున్నారు.
- ఈ పథకం కింద జీవ శిలీంధ్ర నాశినులతో పాటు సూక్ష్మ పోషక పదార్థాలను, కలుపు మందులు, పురుగు మందులను హెక్టారుకు రూ.1500కు మించకుండా రైతులకు సబ్సిడీగా అందజేస్తున్నారు.
- నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతులను రైతులకు ప్రత్యక్షంగా చూపించేందుకు 'ఫీల్డ్ డే' పేరిట రైతు క్షేత్ర దినోత్సవాన్ని జరుపుతున్నారు. సాగు పద్ధతుల వాడకం తీరుతెన్నులపై రైతులకు శిక్షణ ఇస్తున్నారు.

జిల్లాలకు పంటలవారీగా మంజూరైన నిధులు(రూ.లలో)

జిల్లా	వరి	పప్పుదినుసులు	చిరుధాన్యాలు	పత్తి
వరంగల్ రూరల్	1.10 కోట్లు	10 లక్షలు	20 లక్షలు	---
వరంగల్ అర్బన్	35 లక్షలు	10 లక్షలు	8 లక్షలు	4 లక్షలు
జయశంకర్	1.80 కోట్లు	10 లక్షలు	6 లక్షలు	5 లక్షలు
జనగామ	83 లక్షలు	60 లక్షలు	16 లక్షలు	5 లక్షలు
మహబూబాబాద్	1.15 కోట్లు	1.20 కోట్లు	20 లక్షలు	3 లక్షలు

జాతీయ ఆహార భద్రతా పథకం కింద మంజూరైన నిధులతో రైతులకు విత్తనాలు, బయోఫెర్టిలైజర్లు, బయో ఏజెంట్లు, విత్తన శుద్ధి మందులు, కలుపు నివారణ మందులు, పురుగు నివారణ మందులను రాయితీపై అందజేస్తారు.



అధికారులకు టార్గెట్లు ఇచ్చాం

జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలో పకడ్బందీగా అమలుచేసేందుకు అధికారులకు టార్గెట్లు ఇచ్చా. ఖరీఫ్ పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, విత్తనశుద్ధి మందులు ఇతర ఇన్‌పుట్స్ ముందుగానే అందజేశాం. అంతర పంటలుగా పప్పు దినుసులు సాగు చేసేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నాం. ఈ మేరకు రైతు ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసేందుకు రైతులను ఎంపిక చేశాం.

- ఉషా, వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల వ్యవసాయ అధికారి



వ్యవసాయ సాంకేతికతపై పొలాల్లోనే ఎగ్జిబిషన్లు

నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతుల గురించి నేరుగా రైతుల పొలాల్లోనే ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించాం. ఇందుకు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నాం. జాతీయ ఆహార భద్రతా పథకాన్ని రైతులంతా పాటించేలా అవగాహన కల్పిస్తున్నాం.

- పిల్లి సారంగం, జాతీయ ఆహార భద్రతా పథకం కన్సల్టెంట్



గ్యాస్ రాయితీ తుస్

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత నిర్ణయంపై ప్రజాగ్రహం
పేద, మధ్యతరగతి వర్గాలపై పెనుభారం

రఘునాథపల్లి(జనగామ జిల్లా): వంట గ్యాస్ సిలిండర్లపై రాయితీ ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సామాన్య, మధ్య తరగతి కుటుంబాల్లో నిరసన వ్యక్తమవుతోంది. గ్యాస్ సబ్సిడీ ప్రతినెలా రూ.4 తగ్గిస్తూ, కాలక్రమంలో రాయితీకి పూర్తిగా స్వస్తి పలకనున్నట్లు కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 9 నెలల పాటు రూ.4 చొప్పున రాయితీలో కోతపెట్టి, అనంతరం మొత్తం సబ్సిడీని ఎత్తివేయనున్నారు. ఈ నిర్ణయం వల్ల సంపన్న వర్గాలపై పెద్దగా ప్రభావం పడకపోయినా నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలపై మాత్రం తీవ్ర ప్రభావం ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు.

తెల్లరేషన్ కార్డుదారులందరికీ కనెక్షన్లు..

ఇప్పటికే కిరోసిన్, చక్కెర పై సబ్సిడీని ఎత్తివేయడంతో ఇబ్బంది పడుతున్న సామాన్యులకు తాజా నిర్ణయం మరింత ఇబ్బందికరంగా మారనుంది. ఇంటింటికీ గ్యాస్ కనెక్షన్ ఉండాలనే అభిమతంతో తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం శుభపరిణామం. ఇంత వరకు బాగానే ఉన్నా గ్యాస్ పై ఇస్తున్న రాయితీని ఎత్తివేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సాధారణ, మధ్య తరగతి ప్రజలకు రుచించడం లేదు. ఇలాగైతే పొగరహితం ఎలా సాధ్యమవుతుందో అర్థం కావడం లేదు. మహిళలు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాయితీ ఎత్తివేస్తే గ్యాస్ సిలిండర్ కొనలేని పరిస్థితుల్లో కట్టెల పొయ్యిలే శరణ్యమవుతాయని అంటున్నారు. జనగామ జిల్లాలో హిందూస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ కంపెనీలకు సంబంధించిన సుమారు 1,36,055 మంది గ్యాస్ సిలిండర్ వినియోగదారులున్నారు. ప్రతి నెలా జిల్లా లోని వినియోగదారులకు రూ.1.23 కోట్ల సబ్సిడీ లభిస్తుంది. 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం రూ.574 ఉంది. ఇందులో సబ్సిడీ రూ.90 వినియోగదారుడి ఖాతాలో జమ అవుతాయి. 9 నెలల తర్వాత సబ్సిడీ మొత్తం ఎత్తివేస్తే సుమారు నెలకు రూ.1.23 కోట్లు ప్రభుత్వానికి మిగులుతాయి.



సబ్సిడీ ఎత్తివేత దారుణం

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేయడం చాలా దారుణం. గ్యాస్ సబ్సిడీ ఎత్తివేస్తే సిలిండర్ ధరలు ఇంకా పెరిగిపోయే ప్రమాదముంది. ప్రజలను కట్టెల పొయ్యిల నుండి తప్పించి గ్యాస్ పొయ్యిల వాడకం అలవాటు చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఆకస్మికంగా సబ్సిడీని ఎత్తివేయడానికి నిర్ణయం తీసుకోవడం పేద, మధ్య తరగతి కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ ను అందని ద్రాక్షగా మార్చడమే. గ్యాస్ సబ్సిడీని యథావిధిగా కొనసాగించాలి.

- చింతల రేణుక, రఘునాథపల్లి

వెనుకబడిన చేయూత



- డ్రై ఇయర్‌గా 2016-17
- ఈ ఆర్థిక సంవత్సరంలోనూ జాడలేని వార్షిక ప్రణాళిక
- కులవృత్తుల ఫెడరేషన్లకు ప్రోత్సాహం కరువు
- బీసీ కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించని రాష్ట్ర సర్కారు

కలెక్టరేట్(వరంగల్ అర్బన్ జిల్లా)

'జిల్లాల పునర్విభజనతోనైనా సంక్షేమ ఫలాలు అందుతాయని ఆశించిన వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు నిరాశే మిగిలింది. కుల వృత్తినే నమ్ముకొని బతుకుబండి నెట్టుకొస్తున్న తమ జీవనగతి మారుతుందని ఆశించిన బీసీలకు ప్రోత్సాహం కరువైంది. గత రెండేళ్లుగా బీసీ కార్పొరేషన్ నుంచి సబ్సిడీ రుణాలు అందకపోవడంపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరం 'డ్రై ఇయర్'గా మిగిలిపోగా, 2017-18 ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా రాష్ట్ర సర్కారు వార్షిక ప్రణాళికను ప్రకటించలేదు. దీంతో బీసీ యువత ఆందోళనలో మునిగిపోయారు. వివరాలివీ..

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా గత రెండేళ్లుగా సబ్సిడీ రుణాలు అందాయి. కేవలం బీసీలకు మాత్రం అందలేదు. దీంతో సహజంగానే బీసీ నిరుద్యోగ యువతలో విస్మయం వ్యక్తమవుతోంది. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా వరంగల్ అర్బన్ జిల్లాలో 11,20,468 మంది జనాభా ఉండగా, వీరిలో బీసీలు 6,64,146 మంది ఉన్నారు. టీఆర్ఎస్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఎస్సీ, బీసీ, మైనారిటీ, ఎస్టీ కార్పొరేషన్ల నుంచి 80 శాతం రాయితీతో రూ. 5లక్షలకు మించకుండా రుణాలిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. చివరిసారిగా 2015-16 ఆర్థిక సంవత్సరానికి మాత్రమే రుణాలు అందించింది. 2015-16 ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీసీ యువతకు రాయితీ రుణాలు ఇవ్వడం గమనార్హం.

జిల్లాల పునర్విభజన అనంతరం..

జిల్లాల పునర్విభజన అనంతరం వరంగల్ అర్బన్‌కు 285 యూనిట్లు కేటాయించగా, 20 యూనిట్లకు మినహా మొత్తం గ్రౌండింగ్ అయినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే గత రెండేళ్లుగా బీసీ కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకపోవడం గమనార్హం. బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు పొంది జీవితంలో స్థిరపడతామని ఆశించిన నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. యువతలో పలువురు బీసీ కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చి రాయితీ రుణాలపై నేటికీ ఆరా తీస్తున్నారు.

కులవృత్తులకు మొండిచెయ్యి..

కులవృత్తులే ఆధారంగా జీవిస్తున్న కుటుంబాలకు ప్రోత్సాహం కరువైంది. మారిన పరిస్థితులకు అనుగుణంగా కులవృత్తులను అభివృద్ధి చేసుకునేందుకు తగిన పెట్టుబడి లేక.. ఉన్న వృత్తిలో వస్తున్న డబ్బులు సరిపోక చాలా కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. 15 మంది సభ్యులు ఉండి, గుర్తింపుపొందిన సంఘానికి బ్యాంక్ అనుమతితో రూ.30 లక్షల రుణం అందిస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.15వేలు రాయితీ అందించగా రూ.15వేలు బ్యాంక్‌లు రుణంగా ఇవ్వాల్సి ఉంటుంది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో కుల సంఘాలకు సబ్సిడీ రుణాలు అందించలేదు. 2017-18 ఆర్థిక సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాల ఊసె ఎత్తడం లేదు. దీంతో బీసీ కుల వృత్తుల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.







గుర్తింపు పొందిన కులసంఘాలు 11..

వరంగల్ అర్బన్ జిల్లాలో గుర్తింపు పొందినవి 11కుల సంఘాలు ఉన్నాయి. ఇందులో రజక సహకార సంఘం, నాయిబ్రాహ్మణ, వడ్డెర, పూసల/క్రిష్ణ బలిజ, బోయ, సగర/ఉప్పర, బట్రాజు సహకార సంఘం, కుమ్మర, విశ్వబ్రాహ్మణ, గౌడ/గీత కార్మిక, మేదర కుల సంఘాలు ఉన్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించి బీసీ నిరుద్యోగులకు, కుల వృత్తుల వారమైన తమను ఆదుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా బీసీ కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించి తమను ఆదుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



నూతన వార్షిక ప్రణాళిక ప్రకటించాలి

రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌కు వెంటనే బడ్జెట్ కేటాయించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి. గత రెండేళ్లుగా బీసీ నిరుద్యోగ యువత రుణాల కోసం ఎదురుచూస్తున్నారు. రెండు సంవత్సరాలకు సంబంధించిన బడ్జెట్‌ను ఇప్పుడే కేటాయించి యూనిట్లు ఎక్కువ ఇవ్వాలి. 2017-18 వార్షిక ప్రణాళిక వెంటనే ప్రకటించాలి.

- విద్యాసాగర్, బీసీ సంక్షేమ సంఘం అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు



ప్రభుత్వం నుంచి బడ్జెట్ రాలే..

బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంకా బడ్జెట్ కేటాయించలేదు. ప్రస్తుతం గుడుంబా బాధిత కుటుంబాలకు యూనిట్లు పంపిణీ చేస్తున్నాం. ప్రభుత్వం ఆదేశిస్తే 2017-18 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ప్రణాళిక తయారు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఎప్పుడు వస్తదనే దానిపై స్పష్టత లేదు.

- నిస్సార్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, అర్బన్

అక్కంపేట యాదికి లేదా?



గత సంవత్సరం అక్కంపేట జయశంకర్‌సార్ జయంతి సభలో నివాళులు అర్పిస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

- ఆరేళ్ల క్రితం జయశంకర్ సార్ సంతాప సభలో వరాలిచ్చిన నేతల కోసం గ్రామస్థుల ఎదురుచూపులు
- నేటివరకు ఊరివైపు కన్నెత్తిచూడని ప్రజాప్రతినిధులు
- సమస్యలతో స్థానికులు సతమతం
- 6న జయశంకర్ సార్ జయంతికి సీఎం కేసీఆర్ వచ్చేనా?

ఆత్మకూరు(వరంగల్ రూరల్ జిల్లా)

తెలంగాణ సిద్ధాంత కర్త జన్మస్థానమైన అక్కంపేట గ్రామాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా అభివృద్ధి చేస్తామని.. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తీసుకొస్తామని నేతల హామీలు తీరేదెప్పుడోనని గ్రామస్థులు కేసీఆర్ రాక కోసం ఎదురు చూస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సంకల్పాన్ని తీర్చేందుకు ఆరు సంవత్సరాల క్రితం సార్ దశదిన కర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో నేతలు హామీల వర్షాలు కురిపించారు. సుచిరిండియా స్వచ్ఛంద సంస్థ గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఈ సభలో స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితోపాటు మరెందరో నేతలు వరాలు కురిపించారు. ఇవేవీ ఇప్పటిదాకా నెరవేరలేదు. 6న జయశంకర్ జయంతిని పురస్కరించుకుని గ్రామం ప్రస్తుత పరిస్థితిపై ప్రత్యేక కథనం.

ఎక్కడి సమస్యలు అక్కడే..

గ్రామంలో అంతర్గత రోడ్లు లేక నానా అవస్థలు పడుతున్నారు. డ్రెయినేజీలు లేక మురికి నీరు, వాడక నీరు రోడ్లపైన ప్రవహించడంతో దోమలకు ఆవాసాలుగా మారాయి. ఇందిరమ్మ గ్రామాలు వచ్చాయే తప్ప వాటికి పూర్తిస్థాయిలో బిల్లులు రాక అర్ధాంతరంగా నిలిచిపోయిన గృహాలు, మరుగుదొడ్లు లేక, కనీస వసతులైన విద్యార్థులకు తరగతి గదులు, గ్రామ పంచాయతీ భవనం, పశువైద్య శాల లేక ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా కనీసం రెవెన్యూ గ్రామంగా మార్చని దుస్థితి నెలకొందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతి, జయంతికి నేతలు వస్తున్నారు.. హామీలు ఇస్తున్నారే తప్ప అమలుకు నోచుకోవడం లేదని గ్రామస్తులు బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు.

సీపీ ఆధ్వర్యంలో నాటిన మొక్కల జాడ గల్లంతు..

నగర పోలీసు కమిషనర్ జి. సుధీర్‌బాబు అక్కంపేటను దత్తత తీసుకొని గ్రామంలో మొక్కలు నాటించారు. వాటికి నీరు పోసేవారులేక ఎండిపోతున్నాయి. ఇటీవల సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు బెంచీలను ఉచితంగా అందించారు. గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పలుమార్లు అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా మార్చాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి, డిప్యూటీ సీఎం కడియం శ్రీహరికి, నగర పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబుకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది.

సీఎం సార్ వచ్చేనా?

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గ్రామానికి తీసుకొచ్చి సార్ ఆశయాలను గ్రామాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్న నేతల హామీలు ఈ జయంతికైనా సీఎంను తీసుకొస్తారా.. అని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. జయంతి సభను విజయవంతం చేసేందుకు ప్రజలను మభ్యపెట్టేందుకు మళ్లీ హామీలు జల్లులు కురిపిస్తారా.. అని గ్రామస్థులు వాపోతున్నారు. జయశంకర్ పేరుతో రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందని అక్కంపేట గ్రామస్తులు అంటున్నారు. అయినా గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

అక్కంపేట నుంచే సార్ పోరుబాట..



జయశంకర్ సార్ శిష్యులు కేతమ్మ, తెలంగాణ రవియాదవ్

విప్లవాల పురిటి గడ్డ అక్కంపేటలో జన్మించిన కొత్తపల్లి జయశంకర్ సార్ స్వరాష్ట్రంతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించారు. విద్యార్థులు ఆడుకునేందుకు పాఠశాల పక్కనే ఉన్న తన మామిడి తోటను తొలగించి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే విద్యార్థుల కోసం ఎకరం భూమిని విరాళంగా ఇచ్చారు. అప్పటి నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధకు అక్కంపేట నుంచే పోరుకు సార్ శ్రీకారం చుట్టారు. గ్రామంలో అందరికి ఉద్యమ పాఠాలు బోధించారు. 1998వలో మొదటి శిష్యుడిగా బొల్లబోయిన రవియాదవ్ అలియాస్ తెలంగాణ రవియాదవ్, కేతమ్మ, సాయిలుతో పాటు అందరిని తెలంగాణ ఉద్యమం వైపు మళ్లించారు. జయశంకర్ సార్ పిలుపుమేరకు అప్పటి ఆత్మకూరు సర్పంచ్ చిదిరాల సుధాకర్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంలో తన అనుచరులతో చేరారు.



సీఎం సార్.. మా ఊరికొస్తే సంతోషిస్తాం

- సర్పంచ్ కూస కుమారస్వామి

అక్కంపేట గ్రామానికి అగ్రనేతలు వచ్చి హామీల జల్లులు కురిపించింది వాస్తవమే. కానీ ఇంతవరకు అభివృద్ధి పనులు జరిగిన దాఖలాలు లేవు. ఈవిషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం రాలేదు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కేసీఆర్‌ను అక్కంపేటకు తీసుకొచ్చేందుకు ఎంతో ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. ఈ నెల 6న జయశంకర్ సార్ జయంతికి సీఎం కేసీఆర్ వస్తే సంతోషిస్తాం.



అభివృద్ధి చేయలేక పోతున్నాం..

-గోపు మల్లికార్జున్, ఎంపీపీ

జయశంకర్ సార్ ఆశయాలను, ఆయన కన్న కలలను నెరవేర్చలేకపోతున్నందుకు ఆవేదనగా ఉంది. గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని జయశంకర్ సార్ పరితపించేవారు. మా గ్రామానికి ఎందరో నేతలు వస్తున్నారు. వారు ఇస్తున్న హామీలు నెరవేరకపోవడంతో నిలదీస్తున్నారు. అధికార పార్టీలో ఉండి కూడా అభివృద్ధి చేయకపోవడంతో నాకు ఎంతో బాధ కలుగుతోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అక్కంపేటను పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

BANK PO/ CLERKS EXAM SPECIAL

1. Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?
NABARD
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. 'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. 'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

11. When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. What are the objectives of the Primary Dealers (PD) system?
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. Banks normally issue shares in which method?
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. "A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. What is "Floating rate loan"?
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. What is "Term loan"?
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. Interest shall be charged on all advances at which period?
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. The MCLR shall comprise, which of the following?
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. What is "Bulk Deposit"?
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. What is "Composite Cash Credit?
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. What is "Current Account"?
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. What is "Daily product"?
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. What is "Demand deposit"?
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. What is "Notice deposit"?
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. What is "Scheduled commercial Bank"?
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) d	14) b	19) a	24) a
		10) d	15) e	20) a	25) b
1) a	5) e	11) b	16) a	21) e	26) b
2) e	6) a	12) e	17) a	22) a	27) b
3) e	7) a	13) b	18) b	23) b	28) a
4) d	8) a				

Jobs ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్పైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. పాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పోటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెప్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పోటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెప్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్టానియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత: హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్‌ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్‌ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్‌ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ **ఖాళీలు:** 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్‌ఐఇఎల్‌ఐటి


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్‌ఎస్‌ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్నగ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతు న్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

గోల్ఫ్ సాధించాడు





పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్‌ఆర్‌ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతేకాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!



రంగులు వేయండి




మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.



బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.

శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

2013	వరల్డ్ మాస్టర్స్ ఆఫ్ జూనియర్ గోల్ఫ్
2015	జూనియర్ వరల్డ్ గోల్ఫ్ చాంపియన్‌షిప్
2016	యూరోపియన్ జూనియర్ చాంపియన్‌షిప్
2017	వెస్ట్‌బెంగాల్ జూనియర్ బాయ్స్ గోల్ఫ్ చాంపియన్‌షిప్

మానుకోట జిల్లాలో విషాదం

● తల్లి కూతుళ్ల ఆత్మహత్య ● భర్త మద్యంసేవించడమే కారణం
● తట్టుకోలేక మొదట విషం తాగిన బిడ్డ, ఆపై తల్లి


నక్క ఇన్నమ్మ   స్వాతి

ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కాంపెల్లికి చెందిన నక్క ఇన్నమ్మ (40) ఆమె కూతురు స్వాతి(19) ఆత్మహత్యకు పాల్పడ్డారు. కాంపెల్లికి చెందిన రైతు దంపతులు నక్క కిష్టయ్య, ఇన్నమ్మలకు ముగ్గురు కుమార్తెలు. ఇద్దరి కూతుళ్ల వివాహం జరుగగా స్వాతి మూడో సంతానం. ప్రస్తుతం ఖమ్మంలో డిగ్రీ చదువుతుంది. కొంతకాలంగా మద్యం సేవించి ఇంటికి వస్తున్న కిష్టయ్యతో భార్య ఇన్నమ్మకు మధ్య గొడవలవుతున్నాయి. ఇలాగే తాగుతూ డబ్బు వృథా ఖర్చు చేస్తోంటే కూతురి వివాహం ఎలా చేస్తావంటూ భార్య కిష్టయ్యను నిలదీసింది. ఈ వివాదం గురువారం రాత్రి తీవ్ర స్థాయికి చేరుకుంది. తల్లిదండ్రుల మధ్య ఘర్షణతో మానసికంగా కుంగిపోయిన స్వాతి ఇంట్లోవున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో కంగు తిన్న తల్లి కూడా మిగిలిన మందు తాగింది. ఇరువురు అస్వస్థతకు గురి కావడంతో వెంటనే స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. పరిస్థితి విషమించడంతో జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

డీఈవో కార్యాలయంలో ఇంటెలిజెన్స్ ఆరా..!

వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్: వరంగల్ అర్బన్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో గురువారం ఇంటెలిజెన్స్ పోలీసులు గతంలో ఉమ్మడి జిల్లా డీఈవోగా పనిచేసిన డాక్టర్ విజయ్‌కుమార్ అక్రమ వసూళ్లపై ఆరా తీశారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల మధ్య కార్యాలయానికి చేరుకున్న ఇంటెలిజెన్స్ బృందం ఆయన హయాంలో జరిగిన పనుల వివరాలను తెలుసుకున్నారు. అయితే డీఈవో సెలవులో ఉండటం, ఏడీ లేకపోవడంతో పాటు కార్యాలయంలో ఉన్నతాధికారులు ఎవరూ లేకపోవడంతో అందుబాటులో ఉన్న కార్యాలయ సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. అయితే కార్యాలయంలోకి ఇంటెలిజెన్స్ సిబ్బంది రావడంతో సిబ్బంది కొంత ఆందోళనకు గురయ్యారు. అంతే కాకుండా తమకు ఏమైనా సమస్యలు వస్తాయా అనే అనుమానాలతో బిక్కుబిక్కుమంటూ ఉన్నారు.

అగ్ని ప్రమాదంలో నలుగురికి గాయాలు

మట్టెవాడ: వరంగల్ కాశిబుగ్గ ఎస్‌ఆర్ నగర్‌లో గురువారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరుగడంతో నలుగురికి గాయాలైనట్లు ఇంతెజార్ గంజ్ పోలీసులు తెలిపారు. రాజ రాజేశ్వర ఫైర్‌వర్క్స్ నిర్వాహకుడు బాలుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి మౌన దీక్ష

● ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని ఆరోపణ


మౌన దీక్ష చేస్తున్న సృజన, సృజనతో కలిసి ఉన్న సంతోష్ (ఫైల్)

కాటారం: మండల కేంద్రమైన కాటారంలో తనను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడంటూ అయిత సృజన అనే యువతి ప్రియుడి ఇంటి ఎదుట గురువారం మౌనదీక్షకు దిగింది. బాధితురాలు, ఆమె బంధువుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బొమ్మ సంతోష్ అనే యువకుడు, మండలంలోని గూడూరుకు చెందిన సృజన 8 ఏళ్లుగా ప్రేమించుకుంటున్నారు. బంధువులైన సంతోష్, సృజనలు కరీంనగర్‌లో చదువుకుంటున్న సమయంలో ప్రేమించుకున్నారు. అప్పటి నుంచి ఇద్దరు కలిసి పలు చోట్లకు తిరిగారు. ఇద్దరు కలిసి సన్నిహితంగా ఫోటోలు సైతం దిగారు. అయితే పెళ్లి చేసుకుంటానని నమ్మించిన సంతోష్‌ను ఈ ఏడాది పెళ్లి చేసుకోవాలని గట్టిగా అడిగింది. దీంతో గత 5 నెలలుగా రేపు, మాపు అంటూ తప్పించుకు తిరుగుతున్నాడు. ఇటీవల పోలీస్ స్టేషన్‌కు పిలిపించగా తాను సృజనను పెళ్లి చేసుకుంటానని ఒప్పంద పత్రం రాసి ఇచ్చాడు. అయితే ఇప్పుడు తీరా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం లేదని ముఖం చాటేసి మోసం చేశాడంటూ యువతి ప్రియుడి ఇంటి ముందు మౌన దీక్షకు దిగింది. తనకు సంతోష్‌తో పెళ్లి జరిగే వరకు ఇక్కడే ఉంటానని ఆమె స్పష్టం చేసింది. సృజనకు పెద్దపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకురాలు గద్దల పద్మ, గూడూరుకు చెందిన మహిళలు సంఘీభావం తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లగా తనకు పెళ్లో, చావో ఇక్కడే జరగాలని తేల్చి చెప్పడంతో వారు చేసేదేమీ లేక వెనుదిరిగారు.

ఎంజీఎంలో నర్సుల నిరసన

నాలుగు నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్


ఎంజీఎం సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నర్సులు

హన్మకొండ అర్బన్: చాలీచాలని సిబ్బంది ఉన్నప్పటికీ పనిభారాన్ని సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న తమకు సమయానికి వేతనాలు రావడంలేదని ఎంజీఎంలో నర్సులు ఆందోళనకు దిగారు. గురువారం తమకు సమయానికి వేతనాలు ఎందుకు అందజేయడం లేదని ప్రశ్నిస్తూ ఎంజీఎంలోని సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట నర్సులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం జీఎం నర్సింగ్ స్టాఫ్ అసోసియేషన్ కార్యదర్శి ఏ. యాకమ్మ మాట్లాడుతూ.. ఇన్‌కమ్‌టాక్స్ పేరుతో కాలయాపన చేస్తూ వేతనాల బిల్స్ చేయకుండా నాలుగు నెలల నుంచి తమను వేదనకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది లేమితో పనిఒత్తిడిని అధిగమించి విధులు నిర్వర్తిస్తున్న తమకు సకాలంలో వేతనాలు అందేలా చూడాలని ఆమె సూపరింటెండెంట్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంజీఎం నర్సింగ్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షురాలు బి. అరుణాదేవి, కోశాధికారి టి. రెజీనా, ఉపాధ్యక్షుడు కే. సుధారాణి, పి. రోజాలీల, తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు హేమలత, విజయమ్మ, సాయికుమారి, తదితరులు పాల్గొన్నారు.


ముగిసిన మావోల వారోత్సవాలు

వాజేడు : మావోయిస్టుల వారోత్సవాలు గురువారం ముగిశాయి. జూలై 28 నుంచి ఆగస్టు 3వరకు అమరవీరుల వారోత్సవాలకు మావోలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఏజెన్సీలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. ఓ వైపు పోలీసులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తుండగా, మావోలు తమ ఉనికిని చాటుకునేందుకు జిల్లాలోని పలు మండలాల్లో కరపత్రాలు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో మావోల కదలికలపై పూర్తిస్థాయిలో నిఘా పెట్టిన పోలీసులు సఫలీకృతులయ్యారు. గురువారం వాజేడు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ మండపాక చెక్‌పోస్టు వద్ద ము మ్మర తనిఖీలు నిర్వహించారు. సివిల్, సీఆర్పీఎఫ్ బలగాల సాయంతో వాహనాలను క్షుణ్ణంగా సోదా చేశారు.

మంగపేటలో..

మంగపేట : పీఎల్‌జీఏ వారోత్సవాలు ముగింపు రోజున సీపీఐ మావోయిస్టు నక్సల్స్ గోదావరిదాటి మంగపేట మండలం వైపు వస్తారేమోనని గురువారం సాయంత్రం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్సై అరికాటి మహేందర్‌యాదవ్ నేతృత్వంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు రాత్రి వేళల్లో గోదావరి ఫెర్రీ పాయింట్ల వద్ద కూంబింగ్ నిర్వహించారు. అదేవిధంగా బూర్గంపహాడ్- ఏటూరునాగారం ప్రధాన రోడ్డు వెంట వాహనాలను తనిఖీ చేశారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,6.20,9.20
సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్ 2.15,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్ 2.15,7.45	దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.50
PVR - మాదాపూర్ 4.10,10.30	- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
PVR - బంజారాహిల్స్ 10.15,7.55	- ఉప్పల్ 10.50,7.40
PVR - పంజాగుట్ట 11.00,7.25	జిపిఆర్ - కూకట్‌పల్లి 4.40
PVR - కూకట్‌పల్లి 12.40,7.15	- అత్తాపూర్ 10.50,4.30
INOX - బంజారాహిల్స్ 1.30,7.40	- కాప్రా 10.50,4.40
INOX - కాచిగూడ 1.00, 7.10	- దిల్‌సుఖ్‌నగర్ 11.15
- అమీర్‌పేట్ 10.45,10.50	- ఎల్.బి.నగర్ 2.10.,7.45
- శామీర్‌పేట్ 4.50	షా - చింతల్ 11.15,6.15
Cinépolis - కూకట్‌పల్లి 11.00,6.30	శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మల్కాజ్‌గిరి 11.10,7.35	ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinépolis అత్తాపూర్ 2.10,10.30	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI - సికింద్రాబాద్ 11.00,1.40	ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్
Cine Planet - కొంపల్లి 10.45,7.40	

రాధికా - వరంగల్	తేజా మ్యాక్స్ - సూర్యాపేట్	మహేశ్వరి - కొత్తగూడెం
నర్తకి ఎ/సి - ఖమ్మం	కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ	భద్రాద్రి - భువనగిరి
రాజా డీలక్స్ - కరీంనగర్	శ్రీనివాస - సిద్దిపేట	నటరాజ్ - జగిత్యాల
అశోకా - నిజామాబాద్	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ - జడ్చర్ల
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	రాజేష్ - గోదావరిఖని	శ్రీనివాస - మహబూబాబాద్

నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్న 35 ఎంఎం ఎ/సి అబిడ్స్ - 11.30,2.30

అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.30AM

రేపటి నుండి:

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15AM
సినీప్లానెట్ - కొంపల్లి 11.15AM
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 11.00AM

రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - వరంగల్
కిన్నెరసాని 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి
బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణ్‌పేట్
రాజారమేష్ 70 ఎంఎం ఎ/సి - ఆర్మూర్
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - సత్తుపల్లి
శ్రీగణేష్ 70 ఎంఎం ఎ/సి - షాద్‌నగర్
చంద్రహాస్ 70 ఎంఎం ఎ/సి - గంగావతి

Releases - 9296509333 / 9989522999

నేడే బ్రహ్మాండమైన విడుదల



చిన్మయానంద ఫిలిమ్స్, త్రూ పిఆర్‌కె ఫిలిమ్స్ రిలీజ్ - 9154578901

లక్ష్మీకళా - మూసాపేట్ 11.30AM
విజయలక్ష్మి మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15AM

మహేశ్వరి ఎ/సి - మహబూబ్‌నగర్	తిరుమల 70 ఎంఎం ఎ/సి - ఉట్నూర్
రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి	రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - వరంగల్
బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణపేట	

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహా నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్

నేడే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15AM
సినీప్లానెట్ మల్టీప్లెక్స్ - కొంపల్లి 11.00AM

PRASADS ఎ/సి - 12.45PM	INOX ఎ/సి - 4.30PM	ఇసిఐఎల్ - 11.15AM
PVR ఎ/సి - 05.00PM	INOX ఎ/సి - 11.00PM	ఎ/సి - 11.00AM
PVR ఎ/సి - 01.30PM	Cinépolis ఎ/సి - 2.00PM	ఎ/సి - 10.50PM
PVR ఎ/సి - 10.30PM	Cinépolis ఎ/సి - 3.30PM	

రామకృష్ణ - వరంగల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట	కృష్ణప్రియ - కోదాడ
కిన్నెరసాని - ఖమ్మం	మహేశ్వరి - మహబూబ్‌నగర్	N CINEMAS 9000181796	

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి



బచ్చన్నపేటలో మొక్కలు నాటుతున్న కమిషనర్ సుధీర్‌బాబు, డీసీపీ వెంకన్న (ఫైల్)

మన 'రక్షకులు'

పీసీ నుంచి సీపీ వరకు..

- ❖ 'హరితహారం'లో ముందంజలో జిల్లా పోలీసులు
- ❖ 8 లక్షలు పైచిలుకు నాటిన మొక్కలు ❖ యజ్ఞంలా కొనసాగుతున్న పథకం
- ❖ సీడ్‌బాల్స్ స్ఫూర్తిగా.. ❖ వృక్షాలుగా ఎదిగితే హరిత జిల్లాగా జనగామ

జనగామ టౌన్: ఖాకీలంటే పౌరరక్షణే కాదు.. పర్యావరణ రక్షణ సైతం అని జిల్లా పోలీసులు 'హరితహారం' విజయవంతానికి కృషి చేస్తున్నారు. అనునిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో తలమునకలై వుండే పోలీసులు ఊరూరా మొక్కలు నాటుతూ ప్రజల ఆదరణ పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుతం చేపట్టిన మూడవ విడత హరిత హారాన్ని 20 రోజులుగా మహాయజ్ఞంలాగా సాగిస్తూ మిగతా ప్రభుత్వ శాఖలకన్నా ముందంజతో ప్రజలతో మమేకమై 'ఫ్రెండ్లీ పోలీసింగ్'ను పటిష్ఠ పరుస్తున్నారు. జనగామ జిల్లా వరంగల్ వెస్ట్‌జోన్ పరిధిలోకి రాగా... 15 పోలీస్‌స్టేషన్లు, 6 సర్కిల్‌లు, 3 ఏసీపీ కార్యాలయాలు ఉన్నాయి. గత నెల 10వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా పోలీస్‌స్టేషన్ల పరిధిలో ప్రారంభించిన హరితహారం కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, కానిస్టేబుల్ నుంచి కమిషనర్ వరకు నిర్విరామంగా పల్లెలు, పట్టణాలలో హరితహారం కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగిస్తుండటం వేడుకలా సాగుతోంది. డీసీపీ తేజావత్ వెంకన్న పర్యవేక్షణలో ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో స్థానిక ప్రజానీకంతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ప్రతీ రోజు పోలీసు అధికారులు గ్రామాలకు పోలీసుల కుటుంబసభ్యులతో తరలివెళ్లి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి స్థానిక యువజన, మహిళ, రైతు సంఘాలకు ప్రోత్సాహం అందిస్తుండటం ఖాకీలపై ప్రజల్లో నూతన ఒరవడిని సృష్టిస్తోంది. కాగా, జనగామ మండలం పెంబర్తి గ్రామంలో ఏసీపీ పద్మనాభరెడ్డి దత్తత తీసుకొని 20 వేల మొక్కలు నాటడం రికార్డ్‌గా మారింది. డీసీపీ, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు విధి నిర్వహణలో తీరిక చూసుకొని హరిత హారాన్ని జయప్రదం చేస్తుండటం ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. హరితహారం ప్రారంభమైన నాటి నుంచి పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో సుమారు 7,19,945 పై చిలుకు మొక్కలు నాటడం జరిగింది. ఇందులో జనగామ ఏసీపీ పరిధిలో 2,18,000 మొక్కలు, స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీ పరిధిలో 3,00,000 మొక్కలు, వర్ధన్నపేట పరిధిలో 2,68,000 మొక్కలు నాటారు. మరో 10 లక్షలకు పై మొక్కలు నాటేందుకు పోలీస్ శాఖ ద్వారా ప్రణాళికలు సిద్ధం చేశారు. కాగా, ఇప్పటికే 'సీడ్‌బాల్స్' కార్యక్రమం విజయవంతమవగా హరితహారం సక్సెస్ దిశగా కొనసాగుతుండటంతో భవిష్యత్‌లో అటవీ విస్తీర్ణం తక్కువున్న జనగామ జిల్లా హరిత ఖిల్లాగా మారుతుందనడంలో సందేహం లేదు.

పోలీసుల ప్రోత్సాహం ప్రజల్లో ఉత్సాహం...

– ధర్మ జయప్రకాష్‌రెడ్డి, సర్పంచ్, ఓబుల్‌కేశాపూర్



కరుడుగట్టిన ఖాకీలు హరితపరిమళం కోసం పల్లెబాట పట్టడం ప్రజలకు అందించే చేయూత మొక్కల పెంపకంపై ప్రజల్లో ఉత్సాహం కల్గిస్తుంది. కానిస్టేబుల్ నుండి ఉన్నతస్థాయి అధికారుల వరకు పల్లెలను సందర్శించి మొక్కలు నాటడం ప్రజలకు పర్యావరణ పరిరక్షణ పట్ల ఆసక్తి పెంచుతుంది. అన్ని శాఖల కన్న పోలీస్ శాఖ హరితహారంలో ముందంజలో ఉండటం అభినందనీయం.

ప్రజల్లో అవగాహన పెరగాలి..

– డీసీపీ తేజావత్ వెంకన్న



పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచి మొక్కల పెంపకంపై ప్రోత్సహం అందించాలనే లక్ష్యంతో పోలీసు శాఖ పకడ్బందీగా చర్యలు చేపడుతోంది. పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ప్రతీ రోజు పల్లెలు పట్టణాలలో వేలాది మొక్కలు ప్రజలు ఉత్సహంగా నాటుతున్నారు. వెస్ట్‌జోన్ పరిధిలో టార్గెట్‌కు మించి హరితహారం విజయవంతం చేస్తాం.

హరిత జిల్లాగా జనగామ మారాలి

– పుల్లా సంజీవరావు, ఏసీపీ స్టేషన్‌ఘన్‌పూర్



అడవుల శాతం తక్కువగా ఉండి కరువు ప్రాంతంగా వున్న జనగామ ప్రాంతం హరితవనంగా మార్చేందుకు సాగే హరితయజ్ఞంలో అందరు భాగస్వాములు కావాలి. పోలీసుల శాఖ దక్కడం అభినందనీయం. శాంతి భద్రతలతో పాటు పల్లెలు పట్టణాలలో హరిత పరిమళం కోసం శాఖ పరంగా నిర్వరామంగా చేయూత అందిస్తాము.

హరితహారంలో భాగస్వాములమవడం ఆనందంగా ఉంది

– ఏసీపీ పద్మనాభరెడ్డి



సామాజిక బాధ్యతగా ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంచడం హరితహారంలో పోలీసు శాఖను భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉంది. పచ్చదనం పరిరక్షణ కోసం ప్రజలను ప్రోత్సహించడం పోలీసుల సామాజిక బాధ్యతగా కార్యక్రమాలను చేపడుతోంది. ప్రజలు మొక్కలను చిన్నపిల్లల వలె పెంచి పర్యావరణాన్ని కాపాడాలి.

పేద యువతను ప్రోత్సహించడం అభినందనీయం

ఏసీపీ పద్మనాభరెడ్డి

జనగామ కల్చరల్: పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామీణ నిరుపేద విద్యార్థులను ప్రోత్సాహిస్తూ జాగృతం చేసే ప్రయత్నం చేస్తున్న బీజేవైఎం నాయకులను ఏసీపీ పద్మనాభరెడ్డి అభినందించారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ మైదానంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో విజేతలకు గురువారం బహుమతి ప్రదాన కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కోనేటి స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఏసీపీ పద్మనాభరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించి మాట్లాడారు. దేశ దిశ దశలను నిర్దేశించే శక్తి కేవలం యువతకే ఉందన్నారు. క్రీడాకారులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు.

జిల్లా స్థాయిలో ప్రధాన స్థానంలో నిలిచిన జనగామ జట్టును ఆయన అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీఎల్‌ఎన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శివరాజ్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు పవన్‌శర్మ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్, యాసారపు ప్రవీణ్, సొక్కం అనిల్‌కుమార్, హరీష్, వినోద్, క్రాంతి పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏసీపీ పద్మనాభరెడ్డి